విశాలాంధ్ర

మంగళవారం 14 అక్టోబరు 2025 8 పేజీలు

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

3 నుంచి పారిశుద్ధ్య కార్మికుల సమ్మె

విశాలాంధ్ర - కాకినాడ/తణుకు: మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ మూడో తేదీ నుండి సమ్మె చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) పిలుపు నిచ్చింది. ఈ పిలుపులో భాగంగా కాకినాడలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కాకినాడ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు అధ్యక్షతన సోమవారం కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ నిరసనకు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మరణించినా, రిటైర్మెంట్ అయినా వారి స్థానంలో వారి కుటుంబీకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. పర్మినెంట్ కార్మికుల బకాయి డిఏలు తక్షణమే చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం 12వ పిఆర్‌సిని ప్రకటించి ఐఆర్ 30% తక్షణమే ఇవ్వాలని, మున్సిపల్ కార్మికుల ప్రస్తుతం ఉన్న బ్యాంక్ ఖాతా నుండి యాక్సిస్ బ్యాంకులోకి మళ్ళించు కోవాలని కమిషనర్ల ఒత్తిడి నుండి ఆపాలని, 7, 12, 2023 నాటి ప్రభుత్వంలో జరిగిన మున్సిపల్ సమ్మె విరమణ ఒప్పందంలో భాగంగా వర్క్ ఆఫ్ నేచర్ బట్టి ప్రస్తుతం పనిచేస్తున్న ఇంజనీరింగ్ ఆఫీస్ సిబ్బంది, స్కూల్ స్లీపర్స్ వంటి వారికి వేతనాలు పెంచి మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తరపున నవంబర్ 3 నుండి సమ్మె చేస్తున్నట్లు సమ్మె

తణుకులో

▶మిగతా 2లో..

లోతట్టు ప్రాంతాలు జలమయం

- తక్షణచర్యలకు కలెక్టర్ ఆదేశాలు
- రెండు గంటలపాటు కలెక్టర్ పర్యటన

విశాలాంధ్ర -భీమవరం: సోమవారం ఉదయం జోరు వానలో కలెక్టర్ చదలవాడ నాగరాణి సుమారు రెండు గంటల పాటు భీమవరం పట్టణంలోని రజకుల కాలనీ, హౌసింగ్ బోర్డ్, ఇందిరమ్మ నగర్, మెంటేవారి తోట, పిపి రోడ్డు ప్రదేశాలలో భారీ వర్షాలకు నీరు చేరిన లోతట్టు ప్రాంతాలలో కలియతిరిగి పరిశీలించి మున్సిపల్ అధికారులకు అత్యవసర ఆదేశాలను జారీ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సమస్య పునరావృతం కాకుండా శాశ్వత చర్యలకు ప్రణాళికలను రూపొందించాలని ▶మిగతా 2లో..

ప్రతి అర్జీకి నాణ్యతతో పరిష్కారం

కలెక్టరు కె.వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతోపాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టరు కె.భాస్కరరావు, డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి, జడ్పీ సిఇవో యం.శ్రీహరి, జిల్లా పంచాయతీ శాఖ అధికారి కె.అనురాధ, సర్వే ఏడి అన్సారీలు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. ఒక్కోసారి ఫిర్యాదు పరిష్కారానికి కొంత సమయం ▶మిగతా 2లో..

జీఎస్టీ 2.0తో సామాన్యులకు ఊరట

విశాలాంధ్ర - రాజమండ్రి సిటి :కేంద్రం అమలు చేస్తున్న సూపర్ జీఎస్టీ 2.0 అమలుతో ప్రజలకు ఊరట లభిస్తోందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం వై జంక్షన్ నుంచి పుష్కర్ ఘాట్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీని జెండా ఊపి ఆమె ప్రారంభించారు. అనంతరం సూపర్ జీఎస్టీ 2.0 వల్ల కలిగే లాభాలను వివరించారు. పేద, మధ్య తరగతి ప్రజల జీవితాలను మార్చటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చింద న్నారు. స్వదేశీ, మేక్ ఇన్ ఇండియా నినాదాలకు ప్రత్యక్షంగా జీఎస్టీ సంస్కరణలు పెద్ద ఎత్తున తోడ్పడతాయన్నారు. గ్లోబల్ బ్రాండ్లుగా భారతీయ ఉత్పత్తులు పోటీ పడేందుకు పెద్ద ఎత్తున ఆస్కారం కలుగుతుందన్నారు. భారతీయ ఉత్పత్తులు కొనుగోలు

చేస్తే దేశాభివృద్ధిలో నేరుగా భాగస్వాము లైనట్టేనని, కనుక ప్రతిఒక్కరూ మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులను కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పుష్కర ఘాట్ వద్ద పొదుపు సంఘాల మహిళలతో స్వదేశీ వస్తువుల ప్రదర్శన నిర్వహిం చారు. కార్యక్ర మంలో స్థానిక ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిం చారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చొరవతో అందు బాటులోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణల ఫలాలతో సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. సుమారు రూ.8 వేల కోట్లు రాష్ట్ర ప్రజలకు ఆదా అవుతుందని చెప్పారు. నిత్యావసర సరుకులు, గృహోపకరణాలు, ఔష ధాలు, విద్య, స్టేషనరీ ఉత్పత్తులు, వస్త్రాలు, క్రీడా వస్తువులు ఇలా వేర్వేరు రంగాల్లో పన్నులు తగ్గాయని, తద్వారా ప్రతి కుటుంబానికి ఏటా రూ. 15 వేల నుంచి రూ. 30 వేల వరకు ఆదా అవుతుందన్నారు కార్యక్రమంలో అదనపు కమిష నర్ పి.వి.రామలింగే శ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, కమర్షియల్ ట్యాక్స్ అధికారి రత్న కుమార్, సెక్రటరీ జి.శైలజావల్లి, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, ఎంహెచ్ఓ వినూత్న, మెప్మా జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. కనకరాజు, సీఎంఎం రామలక్ష్మి, ఈఈ మదర్సా అలీ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రుల్లో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-తణుకు: ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోరుతూ ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాపిత పిలుపుమేరకు సోమవారం తణుకు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రి కాంట్రాక్ట్ కార్మికులు ప్రదర్శనగా వెళ్ళి డిమాండ్లతో కూడిన వినతిపత్రం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వి. సాయికిరణ్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ తణుకు శాఖ అధ్యక్షుడు కోనాల భీమారావు మాట్లాడుతూ కార్మికుల వేతన బకాయిలు, పీఎఫ్ బకాయిలు తక్షణమే చెల్లించాలని, ఇఎస్ఐ అమలు చేయాలని, ప్రతి వర్కరుకు రెండు జతలు యూనిఫామ్, పనిముట్లు, సేఫ్టీ గ్లౌజులు ఇవ్వాలని, జీఓ 138 ప్రకారం కార్మికులకు 18,600, సూపర్ వైజర్స్ కు 21,000 రూపాయలు ఇవ్వాలని కోరుతూ వినతిపత్రంలో పేర్కొన్నట్టు చెప్పారు. ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ధర్మాని పుష్పలత, పి. రామారావు, టి. భారతి, ఎం. వెంకటలక్ష్మి, పి.రేణుక,పి.విజయలక్ష్మి, డి. ప్రసన్న కుమారి, చోళ్ళ మంగమ్మ, వి. సూరమ్మ, డి. లక్ష్మణరావు, ఎన్.చింతాలు, ఎం. శ్రీను, డి. తంబూరు తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు జిల్లా జేసీగా అభిషేక్ గౌడ

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లా జాయింటు కలెక్టరుగా యం.జె. అభిషేక్ గౌడ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్విని మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసారు. ఈ సందర్భంగా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో పౌరసరఫరాల శాఖ మరింత పటిష్టంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కానున్న దృష్ట్యా ప్రతీ రైతుకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాలో వారం రోజుల పాటు జరిగే హేలాపురి ఉత్సవాలు విజయవంతం అయ్యేలా చూడాలని సూచించారు. అంతకుముందు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడను జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్ పూలమొక్కలు అందించి ఘన స్వాగతం పలికారు.

జీలుగుమిల్లి మండలంలో 144 సెక్షన్ 3లో

కల్తీ మద్యంపై సీబీఐ విచారణ చేపట్టాలి 8లో

పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు 8లో

కల్తీ మద్యాన్ని అరికట్టాలి

విశాలాంధ్ర -భీమవరం: రాష్ట్రంలో ఏరులై పారుతున్న కల్తీ మద్యాన్ని అరికట్టాలని, దీనిపై దళిత సంఘాలు పెద్దఎత్తున ఆందోళన చేపడతామని దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందరకుమార్

అన్నారు. సోమవారం భీమవరం మండలం కొవ్వాడలో దళిత ఐక్య వేదిక జిల్లా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ కల్తీ మద్యం తయారు చేయించి వాటిని మార్కెట్ లో విక్రయించి ప్రజల ప్రాణాలతో కూటమి ప్రభుత్వం ఆటలాడుతుందన్నారు. కల్తీ మద్యం అరికట్టేందుకు ప్రభుత్వంపై దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. అణగారిన వర్గాల ప్రజలను లక్ష్యంగా చేసుకుని కల్తీ మద్యం తయారు చేసి విచ్చల విడిగా విక్రయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎం.సోమయ్య పిట్టా రామారావు, షేక్ సలీమ, టి.నిర్మల, పి.స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణ్‌కు అంతర్జాతీయ పురస్కారం

విశాలాంధ్ర – కొయ్యలగూడెం : ప్రముఖ గుండె వైద్య నిపుణులు కొల్లూరు లక్ష్మణ్‌కు ఇంటర్నేషనల్ కార్డియాలజీ విభాగంలో

సింగపూర్ లో ఈ నెల 10, 11, వ తేదీలలో జరిగిన పి సి ఆర్ 2025 అంతర్జాతీయ స్నాతకోత్సవ సదస్సులో లక్ష్మణ్ ఇంటర్నేషనల్ కార్డియాలజీ విభాగంలో చేసిన సేవలను గుర్తించి, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ అశోక్ సెట్, మైఖేల్ కాంగ్ ఇన్ లీ చేతుల మీదుగా ఫెలోషిప్‌తో గౌరవించి , అంతర్జాతీయ పురస్కారాన్ని అందజేసినట్టు లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదస్సులో సంక్లిష్టమైన కేసులను వివరించడం జరిగిందని, అంతర్జాతీయ సదస్సులో మన భారతదేశం నుంచి అతి కొంత మంది వైద్యులలో తనకు అవకాశం రావడం సంతోషంగా ఉందని అన్నారు. పల్స్ హాస్పిటల్‌లో చేసిన కేసులకు రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ గుర్తింపు, పురస్కారాలు, అంకితభావంతో సేవ చేయడానికి తనకు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. లక్ష్మణ్ కు అంతర్జాతీయ పురస్కారం రావడంతో కొయ్యలగూడెం మండల ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి
(సీనియర్ డివిజన్)
I.P. No.11/2025

పిటీషనర్ :-
1. కామిశెట్టి సాయి శ్యామ్.
2. పిచ్చిక త్రిపురేశ్వరి.

రెస్పాండెంట్స్:-
1. రుంకాని విజయ భగవాన్, S/o. త్రిమూర్తులు, 5-3-4, ఎంప్లాయిస్ కాలని, 31వ వార్డు, శాంతి నగర్, పాలకొల్లు.
2. లక్ష్మిపాలెం వెంకటేశ్వరరావు, S/o. వెంకటరావు, రామాలయం దగ్గర, అడవిపాలెం, పాలకొల్లు.
3. పరసా మురళీ, S/o. శ్రీనివాసు, జగిలంక వారి వీధి, నరసాపురం.
4. టి.ఎస్.వి.రవికుమార్, S/o. ప్రసాదరావు, 31, అన్నదాన సమాజం, పాలకొల్లు.
5. రెడ్డి గౌరినాయుడు, S/o. రెడ్డి సుబ్బారావు, 45-6-35/1, 11వ వార్డు, వెలమగూడెం, పాలకొల్లు.
6. రమేష్, నాగేశ్వరావు, S/o. సాయి రామ ఆయిల్ & మోటార్ స్టోర్స్, ఎర్ర వంతెన దగ్గర, పాలకొల్లు.
7. అంగర అప్పారావు, S/o. వెంకటాద్రి నాయుడు, 3.45, జెడ్.పి. హైస్కూల్ ఎదురుగా, పూలపల్లి, పాలకొల్లు.
8. బవిశెట్టి చంటి, S/o.విశ్వేశ్వరరావు, 6-25, రామాలయం వీధి, ఏనుగువానిలంక, యలమంచిలి మండలం.
9. కొల్లా వెంకటేశ్వరరావు, S/o. రత్నరాజు, కరీంశెట్టివారిపాలెం, తూర్పుతాళ్ళు, నర్సాపురం.
10. మల్లిడి శంకర్, S/o. సర్వేశరరావు, శంకర్ మెడికల్ స్టోర్స్, 1-128, ముత్యాలమ్మ గుడి దగ్గర, పెదమైనవానిలంక.
11. చింతా రవి జార్జి, S/o.ఏసు కుమార్, 1-122/ఎ, మోరి పడమటిపాలెం.
12. నెల్లూరి వీరాస్వామి, S/o. జగన్నాధరావు, 17-1-98, గోగులమ్మ గుడి వీధి, నరసాపురం.
13. మీసాల గోవిందరావు, S/o. అప్పారావు, 5-86, కోదండ రామాలయం, వేడంగి పాలెం.
14. కూనా నరసింహారావు, S/o. దేముడు, 17-1-165/1, కొత్తపల్లి వారి వీధి, రుస్తుంబాద, నరసాపురం.
15. అఫీషియల్ రిసీవర్, ఏలూరు.

పై పిటీషనర్లు ఇన్సాల్వెంట్స్‌గా ఉత్తర్వులు జారీచేయమని, మరియు వారి తాలూకా ఆస్తులు అఫీషియల్ రిసీవర్ గారి ద్వారా అడ్మినిస్ట్రేట్ చేయమని. కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. దాని పై ప్రజానీకానికి ఎమియైన అభ్యంతరములు ఉన్నా ఎడల వాయిదా తేది. **04-11-2025న ఉదయం 10.30 నిమిషాలకు** శ్రీయుత పై కోర్టు వారి ఎదుట హాజరై అక్షేపణలు తెలియచేసుకోవలెను.

వాది తరుపున అడ్వకేట్
నెక్కంటి క్రాంతికుమార్, MHRM BL
నరసాపురం, 9441171563
నరసాపురం. తేది : 13-10-2025

జంగారెడ్డిగూడెంలో భారీ వర్షం

జలమయమైన లోతట్టు ప్రాంతాలు

విశాలాంధ్ర - జంగారెడ్డిగూడెం :జంగారెడ్డి గూడెం మండలం అంతటా సోమవారం భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఉదయం 6 గంటలకు అకస్మాత్తుగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షంతో చెరువులు, కాలువలు పల్లపు ప్రాంతాలన్నీ నీటితో మునిగిపోయాయి. జంగారెడ్డిగూడెం పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా ఉండటంతో మురుగునీరు రోడ్లపైకి రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. శేషాద్రి నగర్ మూడవ లైన్‌లో రహదారిపై నీరు నిలిచిపోవడంతో ఆ వీధిలోని ప్రజలు ఇబ్బం దులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇప్పటికైనా అధికారులు శేషాద్రి నగర్ మూడో వీధికి సిమెంట్ రోడ్డు మంజూరు చేసి డ్రైనేజి పనులు చేపట్టాలని శేషాద్రి నగర్ కాలనీ వాసులు కోరుకుంటున్నారు. చిన్నపాటి వర్షం వచ్చిన శేషాద్రి నగర్ వీధి ప్రజలు ఇబ్బందులు కాకుండా ఉన్నాయని ఆ వీధి వాసులు వాపోతున్నారు.

నూతన ఉపాధ్యాయులకు నియామక పత్రాలు

విశాలాంధ్ర -ముసునూరు: మెగా డీఎస్సీ 2025లో ఉపాధ్యాయులుగా ఎంపికైన ఎనిమిది మందికి ఉద్యోగ నియామక పత్రాలను మండల విద్యాశాఖ అధికారి పి. సుభాషిని, ఎంఈఓ-2 బివిఎస్ సుబ్బారావు అందించారు. సోమవారం మండలంలోని వివిధ ప్రాథమికోన్నత పాఠశాలల్లో వారు పని చేసేందుకు గాను నియామక పత్రాలను అందజేసి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుభాషిని మాట్లాడుతూ అన్ని వృత్తులలోకెల్లా ఉపాధ్యాయ వృత్తి కీలకమైనదని, నైతిక విలువలతో కూడిన సమాజాన్ని తయారు చేయాలన్నా, దేశాభివృద్ధికి తోడ్పడే భావి భారత పౌరులను తీర్చిదిద్దాలన్నా ఉపాధ్యాయుల వల్ల మాత్రమే అవుతుందని అన్నారు. ఎంఈఓ సుబ్బారావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పట్ల ఎంతో బాధ్యతగా మెలగాలని, సమయపాలన తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి లు, ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

పరిష్కారం

(1వ పేజీ తరువాయి)

అవసరం ఉన్నప్పుడు సంబంధిత విషయాన్ని ఫిర్యాదుదారులతో స్వయంగా అధికారులు మాట్లాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు సూపరింటెండెంట్లు తదితర ఉద్యోగులు పాల్గొన్నారు

జలమయం

(1వ పేజీ తరువాయి)

కలెక్టర్ ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన నీరు చేరిన ప్రాంతాల్లోని డ్రైయిన్‌లలో చెత్త, చెదారం, అడ్డంకులను తొలగించడంతోపాటు రోడ్డుకు ఇరువైపులా మెరక ప్రాంతాలను చదువు చేయాలని ఆదేశించారు. ప్రొక్లెన్లను ఏర్పాటు చేసి నిలిచి ఉన్న వర్షం నీటిని తొలగిపోయేందుకు మార్గాలను ఏర్పాటు చేయాలని సూచించారు. నీరు తొలగినచోట చెత్త చెదారం, బురద మట్టిని వెంటనే తొలగించడంతోపాటు, బ్లీచింగ్ చల్లించాలని తెలిపారు. ఏదైనా ఇబ్బందులు ఉంటే మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాలని, జిల్లా కేంద్రమైన భీమవరం పట్టణంలో ఇటువంటి పరిస్థితి ఎదురు కాకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ ఉద్యోగుల పైన ఉందని, సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కలెక్టర్ వెంట భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ రాంబాబు, మున్సిపల్ ఇంజనీర్ త్రినాథరావు, ఎంహెచ్ఓ సోమశేఖర్, డి ఈ లు, ఏఈలు, హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని ప్రముఖులు తదితరులు ఉన్నారు.

కార్మికుల సమ్మె

(1వ పేజీ తరువాయి)

నోటీస్ అడిషనల్ కమిషనర్‌కి అందజేసినట్టు ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా అక్టోబర్ 13న సమ్మె నోటీసులు అందించాలని, గాంధీ విగ్రహాలకు సమస్యలతో కూడిన వినతులు అందజేయాలని, అక్టోబర్ 22న మున్సిపల్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించాలని, అక్టోబర్ 25వ తేదీన మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా వద్ద నుండి బైక్ ర్యాలీ ప్రారంభించాలని, అక్టోబర్ 27న ఆర్డీవో కార్యాలయం ముట్టడి చేయాలని, అక్టోబర్ 29,30 తేదీల్లో సిడిఎంఏ కార్యాలయం ఎదుట దీక్షలు, నవంబర్ 3 నుండి మున్సిపల్ సమ్మె ప్రారంభమవు తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఈశ్వర రావు, ధనాల శ్రీనివాస్, బంగారు రాజేష్, నక్క లక్ష్మణరావు, సింగంపల్లి రమణ, నిమ్మకాయల ఈశ్వరరావు, తంగేళ్ల అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

తణుకు: సుదీర్ఘకాలంగా మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాపిత పిలుపుమేరకు నవంబరు 3వ తేదీ నుంచి సమ్మెకు సమాయత్త మవుతున్నట్టు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు, తణుకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు బొద్దాని నాగరాజు చెప్పారు. ఈ మేరకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తణుకు శాఖ ఆధ్వర్యంలో సోమవారం తణుకు మున్సిపల్ కమిషనర్ టి. రామ్‌కుమార్‌కు సమ్మె నోటీసు సమర్పించారు. ఈ సందర్భంగా భీమారావు, నాగరాజు మాట్లాడుతూ 12వ పీఆర్సీ ప్రకటించి 30 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని, మరణించిన, రిటైర్డ్ అయిన కార్మికుల స్థానంలో కుటుంబ సభ్యులను అవుట్ సోర్సింగ్ విధానంలో విధుల్లోకి తీసుకోవాలని, మున్సిపల్ కార్పొరేషన్ నగర పంచాయతీల్లో పెరుగుతున్న విస్తీర్ణానికి అనుగుణంగా కార్మికుల నిష్పత్తి పెంచాలని, డైలీ వేజ్ కార్మికులను అవుట్ సోర్సింగ్‌లోకి తీసుకోవాలని, పర్మినెంట్ కార్మికుల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, మున్సిపల్ కార్మికుల బ్యాంకు ఖాతాలు బలవంతంగా యాక్సిస్ బ్యాంకుకు మార్చరాదని, కార్మికుల పదవీవిరమణ వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని, కార్మికులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి మున్సిపల్ కాలనీలు నిర్మించాలని తదితర డిమాండ్స్ పరిష్కారం కోరుతూ సమ్మె నోటీసు ఇచ్చినట్టు భీమారావు, నాగరాజు చెప్పారు. మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మందుల ముత్తయ్య, కొంబత్తుల రవికుమార్, బంగారు సూకరాజు, గెద్దం వెంకటేశ్వరావు, కారంపూడి అంజ నేయులు, బోడపాటి నారాయణ,కె. సుజాత, గుడెల్లి వసంత, ముక్కెర రాములమ్మ, అర్జీ పార్వతి, బంగారు లక్ష్మి, మందుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

23న మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర -భీమవరం: ఈ నెల 23వ తేదీ గురువారం 12వ వార్డు అంబేద్కర్‌నగర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు టీడీపీ నాయకుడు మాతా సురేష్ బాబు సోమవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజమండ్రికి చెందిన సిద్దార్థ నర్సింగ్ హోమ్ వైద్యులు తమ సిబ్బందితో వైద్య శిబిరంలో పాల్గొని గుండె, దంత, కంటి వ్యాధులకు, రక్తపోటు, చక్కెర వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి మందులు అందచేస్తారని తెలిపారు. అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా రాజమండ్రిలో వారి ఆసుపత్రిలో చేస్తారని తెలిపారు. శిబిరంలో పాల్గొనే వారు తమ ఆధార్ కార్డులు వెంట తెచ్చుకోవాలని, కంటి ఆపరేషన్ చేయించుకుంటే వారు తమవెంట ప్లేటు, గ్లాసు, తమ సామాగ్రితో పాటు ఆరోగ్యశ్రీ, ఆధార్ కార్డులు తెచ్చుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం ఆయన విజ్ఞప్తి చేశారు.

జీఎస్టీపై ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర -భీమవరం: సూపర్ సేవింగ్ సూపర్ జీఎస్టీ ప్రచార కార్యక్రమాన్ని సోమవారం 3వ వార్డులో టిడిపి శ్రేణులు ఇంటింటా నిర్వహించారు.

ఈ సందర్భంగా కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు మాట్లాడుతూ జీఎస్టి స్లాబ్ తగ్గింపుతో నిత్యావసరాలతో సహ అన్ని ధరలు తగ్గాయని ఒక్కో కుటుంబానికి సగటున ఐదారు వేలు ఆదా అవుతుందన్నారు. జీఎస్టి తగ్గించకుండా అమ్మే వ్యాపారులపై ఫిర్యాదు చేయొచ్చని లేదా తమ దృష్టికి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు మద్దుల రాము, కార్యదర్శి చెల్లబోయిన గోవింద్, నాయకులు యాతం రాఘవులు, అమర్ బాబు, ఎన్.గంగాధర తిలక్, యల మంచిలి శ్రీను, తిరుపతిరావు, గోవింద్ కూటమి నాయ కులు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర- చింతలపూడి: ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వల్ల పేద ప్రజలకు మధ్యతరగతి వారికి లాభం చేకూరుతుందని ఎంపీడీవో కామేశ్వరి అన్నారు. చింతలపూడి

ఎంపీడీవో కార్యాలయం దగ్గర నుండి డ్వాక్రా వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో ఎంపీడీవో కామేశ్వరి మాట్లాడుతూ జీఎస్టి వల్ల సన్న ,చిన్న కారు రైతులకు వ్యవసాయ పనిముట్లపై జీఎస్టి తగ్గిందన్నారు. గృహోపక కరణాల వస్తువులపై జీఎస్టి తగ్గడంతో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం కమల కుమారి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో శ్రీనివాసరావు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, వెలుగు సిసిలు సిసిలు తదితరులు పాల్గొన్నారు.

మన ఊరి ఆడపడుచు- పెళ్ళికానుక బహుకరణ

విశాలాంధ్ర-లింగపాలెం: ధర్మాజీగూడెంలోని ప్రముఖ రాజకీయ నాయకులు ఉప్పల

పాటి వరప్రసాద్, భవాని దంపతులు వివాహం చేసుకునే యువతులకు ఇచ్చే పెళ్ళికానుకను శ్రావణ సంధ్యకు అందించారు.మన ఊరి ఆడపడుచు- పెళ్ళికానుక నినాదంతో రూ.5వేలు నగదు, పెళ్లి వస్త్రాలు బహుకరించటం 2019 నుంచి జరుగుతుంది. ఇప్పటికే 159 మంది వధువులకు వీటిని బహుకరించారు. సోమవారం నాడు జరిగిన కార్యక్రమంలో నూటలపాటి శ్రీను పాల్గొన్నారు.

జీలుగుమిల్లి మండలంలో 144 సెక్షన్

విశాలాంధ్ర-జీలుగుమిల్లి :జీలుగుమిల్లి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా భద్రతా కారణాలతో 144 సెక్షన్ అమలులోకి తీసుకువచ్చినట్టు సోమవారం ఒక ప్రకటనలో ఎస్ఐ వి.క్రాంతి కుమార్ తెలిపారు. ఈ ఆదేశాలు ఈ నెల 30వ తేదీ వరకు అమలులో ఉండనున్నట్లు స్పష్టం చేశారు. సెక్షన్ 144 ప్రకారం, ప్రజలు మూకుమ్మడి సభలు, బహిరంగ ర్యాలీలు, వ్యక్తిగత ఘర్షణలకు దారితీసే ఏవైనా సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు.

ఐదుగురికి మించి గుంపులు కూడడం, బహిరంగంగా నిరసనలు చేపట్టడం, లేక ప్రజలలో కలహం రేకెత్తించే చర్యలు చేపట్టడం పూర్తిగా నిషేధించినట్టు తెలిపారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా చూడటానికి ఈ చర్యలు తీసుకున్నామని ఎస్ఐ తెలిపారు. ప్రజలు శాంతియుతంగా వ్యవహరించాలని, పోలీసులకు సంపూర్ణంగా సహకరించాలని కోరారు. ఆదేశాలను ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అందరూ అర్థం చేసుకుని పోలీసుల సూచనలను గౌరవించాలని, ఎలాంటి అసౌకర్యం జరిగినా పోలీసులను సంప్రదించాలని సూచించారు.

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మంత్రి కొలుసు పార్థసారధి

విశాలాంధ్ర -ముసునూరు : అధికారులు కాలయాపన చేయకుండా తమ దృష్టికి వచ్చిన ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర గృహనిర్మాణ, పౌర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు. మండలంలోని చింతలపల్లి గ్రామ పర్యటన సందర్భంగా మంత్రి ప్రజల వద్ద నుండి పలు సమస్యలపై అర్జీలు తీసుకుని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వాటిని పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు.

మంత్రి తమ దృష్టికి వచ్చిన సమస్యల్లో పింఛన్లు, ఇళ్ల స్థలాలు, పొలం పాస్ పుస్తకాలు, గతంలో నిర్మించబడిన ఇళ్లకు బిల్లులు చెల్లించకపోవడం, రెవిన్యూ, విద్యుత్ తదితర సమస్యలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ప్రజలు, కార్యకర్తలు సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసిన మంత్రికి హర్షం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గద్దె రఘు బాబు, బుజ్జి పాలడుగు నాగం బాబు తదితరులు పాల్గొన్నారు.

'స్త్రీ శక్తి'తో ఒరిగిందేమీ లేదు

విశాలాంధ్ర-ఏలూరు: స్త్రీ శక్తి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వలన ఒరిగిందేమీ లేదని సీపీఐ కామవరపుకోట మండల కన్వీనర్ టీవీఎస్ రాజు అన్నారు. సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్లో ప్రజలకు అవసరమైన పలు మౌలిక సమస్యలను గుర్తించకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయడం తప్ప సమాజానికి ఏ విధమైన ప్రయోజనం లేదన్నారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు తమ పిల్లలను కార్పోరేట్ విద్యాసంస్థల్లో చదివించే ఆర్థిక స్తోమత లేక ప్రభుత్వ పాఠశాలలకు పరిమితం చేస్తున్న పేద, మధ్యతరగతి విద్యార్థులందరికీ కార్పొరేట్ విద్యాసంస్థలు ఉచిత విద్య సౌకర్యం కల్పించాలని సీపీఐ నాయకులు టీవీఎస్ రాజు కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

తీవ్రమైన అనారోగ్యంతో అల్లాడిపోతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారికి కార్పోరేట్ వైద్యశాలల్లో ఉచిత వైద్య సౌకర్యం కల్పించి ప్రజల ప్రాణాలు కాపాడాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు.

పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ జీతాలు విడుదల చేయాలి

విశాలాంధ్ర -చింతలపూడి: ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ జీతాలు, పెండింగ్ పీఎఫ్ లను విడుదల చేయాలని కోరుతూ సోమవారం స్థానిక చింతలపూడి ఏరియా

ఆసుపత్రిలో పారిశుద్ధ్య కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల సంఘం (ఏఐటియుసి అనుబంధం) అధ్యక్షురాలు తొర్లపాటి మరియమ్మ మాట్లాడుతూ గత మూడు నెలలుగా పెండింగ్ జీతాలు విడుదల చేయాలని, 15 నెలల పిఎఫ్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం కాంట్రాక్టు వ్యవస్థ మారినప్పటికీ మళ్లీ అదే కాంట్రాక్టుకి టెండర్ వచ్చినా పాత బకాయిలు విడుదల చేయకుండా పాత పిఎఫ్ లు విడుదల చేయకుండా అదే కాంట్రాక్టరుకే టెండర్లు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని జిల్లా వైద్య అధికారులను ప్రశ్నించారు. ఆ కాంట్రాక్టర్ పెండింగు బిల్లులు చెల్లించకుండా అతనికే కాంట్రాక్టు ఇవ్వడం వెనుక జిల్లా వైద్యాధికారుల ప్రమేయం ఉందన్నారు. తక్షణం కాంట్రాక్టర్ని మార్చి పాత బకాయిలు చెల్లించి కొత్త కాంట్రాక్టర్కు అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారులకు కోరారు. ఈ కార్యక్రమంలో రాజు,నాగరాజు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో : జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ శానిటరీ వర్కర్స్ మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్

చేస్తూ ఏపీ మెడికల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సోమవారం విధులు బహిష్కరించి జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి గౌరవాధ్యక్షులు జంపన వెంకట రమణరాజు మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని శానిటరీ వర్కర్స్కు మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం వలన ఆకలితో అలమటిస్తున్నారని అన్నారు. ఆకలితో విధులు నిర్వర్తించాలంటే కార్మికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, కాంట్రాక్టర్ వెంటనే శానిటరీ కార్మికులకు బకాయి పడ్డ మూడు నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో విధులు బహిష్కరించడంతోపాటు , యూనియన్ నిర్ణయించే ఆందోళన కార్యక్రమంలో పూర్తి స్థాయిలో పాల్గొంటా మని హెచ్చరించారు. కార్మికులకు ఇవ్వవలసిన మూడు నెలల వేతనాలు విడుదల అయ్యేంతవరకు కార్మికులు విధుల్లోకి వెళ్లరని, రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడు తున్న కార్మికులకు క్రమ పద్ధతిలో వేతనాలు ఇవ్వకపోవడం కాంట్రా క్టర్కు పరిపాటి అయ్యిందని అన్నారు. ఆందోళన చేసినప్పుడే కొద్దోగొప్పో కార్మికులకు వేతనాలు విడుదల చేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని రాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వేముల రాజు మేరీ, దయామణి జె. దుర్గారావు పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్కు సమ్మె నోటీసు

విశాలాంధ్ర -భీమవరం: తమ అపరిష్కృత సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని నవంబరు 3వ తేదీనుండి సమ్మెలోకి వెళ్తున్నామని మున్సి పల్ వర్కర్స్ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిలారి మల్లేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గసభ్యులు చెల్లబోయిన రంగారావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సమ్మె నోటీసును మున్సిపల్ కమిషనర్ కె.రామ చంద్రారెడ్డికి నాయకులు సోమవారం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మృతి చెందిన, రిటైరైన ఔట్ సోర్సింగ్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. 12వ పిఆర్సీ ప్రకటించి 30 శాతం ఐఆర్ ఇవ్వాలని, పెరిగిన జనాభా కనుగుణంగా కార్మికుల నిష్పత్తిని పెంచాలని డిమాండ్ చేశారు. పర్మినెంటు కార్మికుల పెండింగ్

బకాయిలు, రిటైర్డు అయిన మరణించిన కార్మికులకు గ్రాట్యుటీ ఎన్క్యాష్మెంటు, ఎరండ్ లీవ్స్ సత్వరమే విడుదల చేయాలని, డైలీవేజస్ కార్మికులను ఔట్సోర్సింగ్ లోకి తీసుకోవాలని, కార్మికులతో బలవంతంగా యాక్సెస్ బ్యాంకు అకౌంట్లు తెరిపించవద్దని నాయకులు డిమాండ్ చేశారు. 62 సంవత్సరాలకు పదవీ విరమణ వయస్సును పొడిగించాలని, సులభ్ నిర్వహణ మున్సిపల్ కార్మికులకు ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులకు ఇల్లు ఇళ్ళ స్థలాలు కేటాయించి మున్సిపల్ కాలనీలు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నీలాపు చిత్తరంజన్, నీలాపు శ్రీను, రెల్ల రాము, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 3న సమ్మె జయప్రదం చేయాలి

విశాలాంధ్ర- నూజివీడు టౌన్: నవంబర్ మూడో తేదీన జరుపతలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి నూజివీడు నియోజకవర్గ కార్యదర్శి చాట్ల పుల్లారావు కార్మికులను కోరారు. సోమవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో తలపెట్టిన సమ్మెపై మున్సిపల్ కార్మికులు కమిషనర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ మరణించిన మున్సిపల్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలనే ప్రధాన డిమాండ్తో చేపట్టనున్న సమ్మెను జయప్రదం చేయాల న్నారు. రాష్ట్రంలో పలు మున్సిపల్, కార్పొరేషన్, నగర పంచాయతీల్లో గత రెండేళ్లుగా మరణించిన కార్మికుల స్థానంలో కుటుంబ సభ్యులకు అవుట్సోర్సింగ్ విధానంలో జరుగుతున్న జాప్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి ఉద్యోగ కల్పన చేపట్టాలన్నారు. 12వ పిఆర్సి ప్రకటించి, ఐఆర్ 30% ఇవ్వాలన్నారు. మున్సిపల్ కార్మికుల ప్రస్తుతం ఉన్న బ్యాంకు ఖాతాలో నుండి యాక్సిస్ బ్యాంకులోకి మళ్లించుకోవాలనే

కమిషనర్ల ఒత్తిడిని వెంటనే ఆపాలన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా కార్మికులు పెంచాలన్నారు. డైలీ వేజ్ కార్మికులను అవుట్సోర్సింగ్ లో తీసుకోవా లన్నారు. పెండింగ్లో ఉన్న పర్మినెంట్ కార్మికుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, మున్సిపల్ సమ్మె విరమణ ఒప్పందంలో భాగంగా వర్క్ ఆఫ్ నేచర్ ని బట్టి ప్రస్తుత పని చేస్తున్న కార్మికులకు వేతనాల పెంచి చెల్లింపులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అనుబంధరంగం మున్సిపల్ వర్కర్స్ యూని యన్ నూజివీడు మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల విజయ్, అల్లం కనకదుర్గ, పృథ్వీరాజ్, సరస్వతి, తుపాకుల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా రైతులు జీవితకాలపు లైసెన్సులు పొందాలి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండల ఆక్వా రైతులు అందరూ కూడా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆక్వా డెవలప్మెంట్ అథారిటీ చట్టంలో పాత లైసెన్సులను జీవిత కాల పరిమితితో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని గణపవరం మండల మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ఎన్.శివరామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. లేకుంటే ప్రభుత్వం నుండి లభించే ఆక్వా విద్యుత్ సబ్సిడీ, ఇతర ప్రభుత్వ పథకాలు ఆక్వా చెరువులకు వర్తించదని ఆయన అన్నారు.పశ్చిమ

గోదావరి జిల్లాలో 1,32,563 ఎకరాలకు గాను ఇప్పటి వరకు 50,449 ఎకరాలు మాత్రమే అప్సడాలో లైసెన్స్ పొంది ఉన్నారని తెలిపారు. గణపవరం మండలంలో సుమారు 3వేల ఎకరాల వరకు ఇంకా అప్సాడలో నమోదు చేసుకోలేదని, సత్వరమే సమీప సచివాలయంలోని విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ ద్వారా నమోదు చేయించుకోవాలని ఆక్వా రైతులను కోరారు.

బీసీలకు రక్షణ చట్టం అమలు చేయాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: కూటమి ప్రభుత్వం బిసిలకు రక్షణ చట్టం అమలు చేయా లని కోరుతూ మంగళ గిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావును టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొండపల్లి రవి సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో బిసిలపై దాడులు జరిగాయన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా బిసిలకు రక్షణ చట్టం అమలు

చేయాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి బిసిలకు ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీ అండగా వుంటుందన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రితో మాట్లాడి బిసిలకు న్యాయం జరిగేటట్లు చూస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన

విశాలాంధ్ర- పాలకోడేరు: పాలకోడేరు మండలం పెన్నాడ గ్రామంలో ఉన్న భీమవరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఆంధ్రా విద్యార్థి సంఘం, జాతీయ సేవా పథకం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం మాదక ద్రవ్యాల నివారణ అవగాహన

కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వీరవాసరం జెడ్పీటీసీ సభ్యులు గుండా జయ ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ చదువు మీద శ్రద్ధ చూపించాలని అన్నారు. మరొక అతిథి బండి రమేశ్ మాట్లాడుతూ విద్యార్థులు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పర్తి సురేష్, అల్లు వంశీ కృష్ణా, ఏవీఎస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు పరిష్కరించాలి -కలెక్టర్ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: పిజిఆర్ఎస్‌లో అందిన అర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టర్ చదలవాడ నాగరాణి తో పాటు జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పిడి డాక్టర్ కె.సి. హెచ్.అప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, జిల్లా సర్వే అధికారి కె.జాషువా జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజలనుంచి 95 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో ప్రజలు సమర్పించిన అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ ట్రిపునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టును ఢీకొట్టి.. కాల్వలోకి దూసుకెళ్లి...

కుక్కునూరులో బోల్తా పడ్డ కారు

విశాలాంధ్ర - కుక్కునూరు: కుక్కునూరు ప్రధాన రహదారిపై సోమవారం ఓ కారు అదుపు తప్పి కల్వర్టును ఢీకొట్టి కాలువలోకి దూసుకెళ్లింది.ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న దంప తులు సురక్షి తంగా బయట పడ్డారు.రాజమండ్రికి చెందిన ఏలూరి జాన్ షడ్రక్ అతని భార్య రాణి సోమవారం ఉదయం పని నిమిత్తం చర్లకు బయలుదేరారు. ఈ క్రమంలో కారు కుక్కునూరు రహదారిపై అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టి క్రింద ఉన్న కాల్వలోకి దూసుకెళ్లింది. కారుతో పాటు దంపతులు కూడా కాల్వలో పడ్డారు. దంపతులు కేకలు వేయడంతో ప్రమాదాన్ని గమనించిన స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని దంపతులను క్షేమంగా బయటకు తీయడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు. సుమారు గంట పాటు స్థానికులు శ్రమించి యంత్రం సహాయంతో ప్రమాదానికి గురైన కారును కాల్వలో నుంచి బయటకు తీసారు.ఈ ప్రమాదంలో కారు ముందు భాగం దెబ్బతిన్నది. సమాచారం తెలుసుకున్న కుక్కు నూరు ఎస్సై రాజా రెడ్డి ప్రమాద స్థలానికి చేరుకుని బాధితులను వివరాలు అడిగి విచారణ చేపట్టారు.

జీఎస్టీపై అవగాహన కల్పిస్తూ అధికారుల బైక్ ర్యాలీ

విశాలాంధ్ర-భీమడోలు: జీఎస్టీ తగ్గింపుతో అన్ని వర్గాలవారికి మేలు కలుగుతుందని భీమడోలు తహసీల్దార్ బి. రమాదేవి, ఎంపీ డీఓ పద్మావతి దేవి అన్నారు. సోమవారం జీఎస్టీ సంస్కరణలపై అవగాహన కల్పిస్తూ అధికా రులు, సచివా లయ సిబ్బంది భీమడోలు గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం స్థానిక భీమడోలు పంచాయతీ కార్యాలయంలో అధికారులు గ్రామస్థులకు అవగాహనా సదస్సు నిర్వహించి జీఎస్టీ ప్రయోజనాలపై, స్వదేశీ వస్తువుల వినియోగంపై అవగాహన కల్పించారు. కేంద్రం సవరించిన జీఎస్టీ స్లాబుల వ్యత్యాసాలు, సామాన్యులకు కలిగే లబ్ధిని వివరించారు. కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి తనూజ, ఏఎంసీ చైర్మన్ శేషపు శేషగిరి, మాజీ జడ్పీటీసీ కరణం పెద్దిరాజు, కుక్కల ప్రసాద్, పైడిమాల యుగంధర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరం

విశాలాంధ్ర - ముదినేపల్లి : హెచ్ఐవి మానవ రక్తంలోనే ఉంటుందని ఎమ్ ఎల్ హెచ్ పి జి స్నేహ అన్నారు. మండలంలోని వడాలి గ్రామంలో రాష్ట్ర ఎయిడ్స్ నియంతరణ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవి అంటువ్యాధి కాదని ఇది నాలుగు మార్గాల ద్వారా సంక్రమిస్తుందని వివరించారు. అక్రమ లైంగిక సంబంధాలు, సురక్షితం కాని సూదులు, సిరంజిలు, సురక్షితం కాని రక్తమార్పిడి వల్ల, తల్లిదండ్రుల ద్వారా పుట్టబోయే పిల్లలకు సంక్రమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బడుగు రాజేష్, ఏఎన్ఎం జి.చంద్రిక, పంచాయతీ కార్యదర్శి వై.శ్యాంసుందర్, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కల్తీ మద్యాన్ని అరికట్టాలి

విశాలాంధ్ర -కైకలూరు: ప్రాణాలను తీస్తున్న కల్తీ మద్యాన్ని అరికట్టాలన్న ధ్యేయంతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఏలూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు, కైకలూరు మాజీ ఎంఎల్ఏ దూలం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కైకలూరు రైల్వే స్టేషన్ రోడ్డులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి కార్యకర్తలు నాయకులతో కలిసి కైకలూరులోని ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ వద్దకు చేరుకుని సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం అందించారు.అనంతరం పత్రికా సమావేశాన్ని నిర్వహించారు. దూలం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల బట్టబయలైన నకిలీ మద్యం తయారీ, సరఫరా చూస్తే చాలా ఆందోళన కలుగుతున్నదన్నారు. యథేచ్ఛగా సాగుతున్న ఈ దందా మూలాలు రాష్ట్రంలో కొన్ని చోట్ల కనిపిస్తున్నాయని, నకిలీ మద్యం గుట్టు పూర్తిగా తేల్చేందుకు వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా వైన్ షాపులు, పర్మిట్ రూములు, బార్లు, బెల్ట్ షాపులలో ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్ గారు, రాష్ట్ర ఎస్సీ సెల్ విభాగ కార్యదర్శి గుమ్మడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి ముదినేపల్లి మండల ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డీజీపీ చంద్రశేఖర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-వీరవాసరం: పట్టుదలతో కష్టపడి చదివి అవిశ్రాంత కృషితో ఉన్నతస్థాయికి చేరుకుని నేడు కేరళ రాష్ట్ర డిజిపిగా ఉండటం ఎంతో గర్వ కారణమని పూర్వపు విద్యార్థులు గుండా రామకృష్ణ, వీరవల్లి రామకృష్ణ, రిటైర్డ్ డిఎస్పీ బోసు అప్పారావు, డిజిపి తోటి విద్యార్థి బోసు గంగాధర అప్పారావు, బాజింకి కృష్ణారావు తెలిపారు. కేరళ రాష్ట్ర డిజిపిగా ఉన్న రావాడ ఆజాద్ చంద్రశేఖర్ వీరవాసరం గ్రామ వాసి కావడం గ్రామానికి, గ్రామస్తులకు గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనే నానుడిని నిజం చేస్తూ మట్టిలో మాణిక్యంలా మనందరి ముందు తిరిగిన వ్యక్తి నేడు కేరళ రాష్ట్రానికి డీజీపీగా మన గ్రామ ఖ్యాతిని పెంచారని అన్నారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు జుత్తిగ శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఎస్. ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చౌక్‌డిపో డీలర్‌పై చర్యలు

విశాలాంధ్ర-లింగపాలెం: ధర్మాజీగూడెం లోని 3వ నంబర్ చౌక డిపోలో నిత్యవసర సరుకులు సక్రమంగా సరఫరా చేయటం లేదని వినియోగదారులు ఫిర్యాదు చేయడంతో తనిఖీలు నిర్వహించారు. తహసీల్దార్ నజీముల్లాషా ఆదేశాలతో సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ దుర్గ ప్రసాద్ చౌక డిపోలో తనిఖీలు నిర్వహించారు. వినియోగదారుల నుంచి వివరాలు సేకరించారు. మూడో నెంబరు చౌక డిపో నిర్వహణపై వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తనిఖీ అధికారి తెలిపారు.దీంతో మూడో నెంబరు చౌక డిపో బాధ్యతలను రెండవ నెంబరు చౌక డిపో డీలర్‌కు అప్పగిస్తున్నట్లు అధికారి తెలిపారు. చౌక డిపో డీలర్లు సక్రమంగా విధులు నిర్వర్తించకపోతే ఇటువంటి చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరించారు.

దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురి అరెస్టు

విశాలాంధ్ర-లింగపాలెం: మహిళల నుంచి బంగారపు ఆభరణాలు దొంగిలించిన ఐదుగురు నిందితులను పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ధర్మాజీగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన బంగారు ఆభరణాల అపహరణలో దొంగతనాలకు పాల్పడిన ఇరువురిని పట్టుకోవడంతో పలు నేరాలకు పాల్పడిన సంఘటనలను వెలికి తీశారు. ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్ పర్యవేక్షణలో జంగారెడ్డిగూడెం డీఎస్పీ రవిచంద్ర ఆదేశాలతో చింతలపూడి సర్కిల్ ఇన్ స్పెక్టర్ క్రాంతికుమార్, ధర్మాజీగూడెంఎస్సై వెంకన్న బాబు, పోలీసు సిబ్బంది వెంకటేశ్వర రావు, దేవయ్య,సతీష్ హనుమంతు, సత్యనారాయణ, విష్ణుకుమార్ కలిసికట్టుగా దొంగతనాలకు పాల్పడిన వారిని వలపన్ని పట్టుకున్నారు. దొంగతనాలకు పాల్పడిన వారి నుంచి 80 గ్రాముల బంగారాన్ని రికవరీ చేశారు. ఐదుగురు వ్యక్తులు నేరాలకు పాల్పడినట్లు పోలీసు అధికారులు వెల్లడిం చారు. లింగపాలెంకు చెందిన బి.నాగలక్ష్మి తన భర్తతో కలిసి ధర్మాజీ గూడెంలోని చెరువు కట్టపై వస్తుండగా వీరిని అడ్డగించి మహిళ మెడలోని బంగారపు ఆభరణాలను దొంగిలిం చారు. ఈనేరానికి పాల్పన వారిని పోలీసులు వలపన్ని పట్టుకోవడంతో వీరు చేసిన నేరాలు వెలుగులోకి వచ్చాయి. సవల భార్గవ కృష్ణ, బరజాడ హరీష్ వర్ధన్, కాకర పత్తిగణేష్, కోలా అప్పారావు, భక్తి హేమతి కలిసి పలు నేరాలకు పాల్పడ్డారని పోలీసు అధికారులు తెలిపారు. వీరు పూళ్ళ, భీమడోలు, ఏలూరు త్రీ టౌన్ పరిధిలో,అడివి నెక్కలంలోని మహిళల నుంచి బంగారపు ఆభరణాలు దొంగిలించారని తెలిపారు. నేరాలు చేయటానికి ఉపయోగించిన హోండా యాక్సిస్,హోండా యాక్టివా, రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్,బజాజ్ పల్సర్ వాహనా లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. నేరాలను చేసిన వారిని పట్టుకున్న పోలీసు అధికారులను, సిబ్బందిని పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

భారీ వర్షంతో జనజీవనం స్తంభన

విశాలాంధ్ర -లింగపాలెం: లింగపాలెం మండలంలో భారీ వర్షం పడింది.వర్షం వల్ల జనజీవనం పూర్తిగా స్తంభించింది. రబీ సీజన్ ప్రారంభంలో పడిన వర్షంతో ప్రయోజనం కలిగిందని రైతులు అంటున్నారు. పడిన భారీ వర్షం వల్ల పత్తి తోటలకు నష్టం వాటిల్లుతుందనే ఆందోళనను ఈపంట వేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి తోటలలో నీరు నిలవ లేకుండా చేసుకోవాలని నీరు నిలవ లేకుండా ఉంటే తోటలకు ఎటువంటి నష్టం ఉండదని వ్యవసాయ శాఖ అధికారి ప్రదీప్ కుమార్ తెలిపారు.

వర్షంతో ఇబ్బందులు: పడిన వర్షానికి కలరాయనగూడెం ఉన్నత పాఠశాల జలమయమైంది. పాఠశాల ఆవరణ అంతా నీటితో నిండింది. పాఠశాల ఆవరణ చెరువును తలపిస్తున్నది. నీరు నిలవ ఉండటంతో పాఠశాలకు వచ్చేందుకు,వెళ్లేందుకు విద్యార్థులు, ఉపాధ్యా యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షానికి మండలంలో దెబ్బతిన్న రోడ్లపై నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర అంత రాయం కలిగింది.

కొలువుదీరిన ఆరుగురు నూతన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-లింగపాలెం: డీఎస్సీ ద్వారా నూతనంగా ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందిన ఆరుగురు లింగపాలెం మండలంలో కొలువుదీరారు. రంగాపురం-1, కే.గోకవరం-2, కొత్తపల్లి-2 ఉన్నత పాఠశాలలకు,మఠం గూడెం ప్రాథమికోన్నత పాఠశాలకు1 ఉపాధ్యాయుడు విధుల్లో జాయిన్ అయ్యారు. మండలంలో 13 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉండగా మరో ఏడుగురు ఉపాధ్యాయులను నియమించలేదు. నలుగురు స్కూల్ అసిస్టెంట్లు, ఇద్దరు సెకండరీ గ్రేడ్,ఒకఎల్. ఎఫ్.ఎల్ ప్రధానోపాధ్యాయుల నియామకాలు జరగలేదు. 50 శాతం ఉపాధ్యాయులు ఉండటంవల్ల ఈ పోస్టులను నియమించలేదని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

జాబ్ కార్డు ఉన్నవారు ఈకేవైసీ తప్పనిసరి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలంలో జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని గణపవరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్.బేబీ శ్రీలక్ష్మి అన్నారు. సోమవారం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న తీరుపై సమీక్షిం చారు. ఎంపీడీవో ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కేవైసీని మీ గ్రామ పంచాయతీలోని ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్స్ ద్వారా మీ గ్రామ పంచాయతీ లోనే నిర్వహించనున్నట్టు తెలియచేసారు.ఈకేవైసీ అయిన వారికి మాత్రమే ఉపాధి పని కల్పించడానికి అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. అందరు ఉపాధి శ్రామికులు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. ఇప్పటి వరకు గణపవరం మండలంలో మొత్తం 11,384 యాక్టివ్ జాబ్ కార్డులు ఉండగా అందులో 6,488 జాబ్ కార్డు లకు ఈ కేవైసీ చేశారని, మిగిలిన 4,896 కార్డుల వారు త్వరిత గతిన ఈనెల20 తేదీలోపు నమోదు కావలసినదిగా ఉపాధి శ్రామికులను ఆమె కోరారు.

భీమడోలు ఎక్సైజ్ స్టేషన్ వద్ద వైసీపీ ఆందోళన

విశాలాంధ్ర-భీమడోలు: కల్తీ మద్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేస్తూ భీమడోలులో వైసీపీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. వైసీపీ అధినాయకత్వం పిలుపుమేరకు సోమవారం పార్టీ ఏలూరు పార్లమెంటరీ ఇంచార్జ్ కారుమూరి సునీల్ ఆధ్వర్యంలో ఉంగుటూరు నియోజకవర్గానికి చెందిన వైసీపీ శ్రేణులు భీమడోలు జంక్షన్ నుంచి స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌కు నిరసన ర్యాలీ చేపట్టారు. ఎక్సైజ్ స్టేషన్ వద్ద కల్తీ మద్యం అరికట్టాలని, బెల్టు షాపులు తొలగించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎక్సైజ్ సిఐ నన్నపనేని కళ్యాణికి కారుమూరి సునీల్ పార్టీ నేతలతో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉంగు టూరు, నిడమర్రు, గణపవరం, భీమడోలు మండలాలకు చెందిన వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ. 5.70 కోట్లతో డ్రైనేజీ నిర్మాణ పనులు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లిలో ఇటీవల కాలంలో ముంపు నివారణకు రూ.5 కోట్ల 70 లక్షలతో డ్రైనులు నిర్మాణ పనులు పూర్తి చేశామని టీడీపీ నాయకుడు దేవరపల్లి సొసైటీ చైర్‌పర్సన్ ఉప్పులూరి రామారావు పేర్కొన్నారు సోమవారం సొసైటీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దేవరపల్లిలో అధిక వర్షాల వలన పల్లపు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నారన్నారు. గోపాలపురం ఎమ్మెల్యేగా బాధ్య తలు చేపట్టిన అనంతరం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ముంపుప్రాంతాలను పరిశీలించారని ఆయన తెలిపారు. ముంపునివారణకు తానుపూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారని ఆ హామీ మేరకు రూ.5 కోట్ల 70 లక్షలతో పనులు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా వెంకటేశ్వరస్వామి ఆలయం ప్రక్కనగల డ్రైనుపూడిక తీయించామని, అదేవిధంగా హైస్కూల్ రోడ్డు డ్రైనులు పూడిక తీశామని యూనియన్ బ్యాంకు స్టేట్ బ్యాంకు సమీపంలో పూడిక తీశామని తెలిపారు. కొత్తగూడెం పంచాయతీలో రూ.25 లక్షలతో డ్రైన్ నిర్మాణ పనులు చేపట్టామని రామారావు తెలిపారు. దేవరపల్లి గ్రామంలో ముంపు నివారణకు రూ.5 కోట్ల 70 లక్షలు నిధులు మంజూరు చేయించిన గోపాల పురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సోమవారం ఉదయం దేవరపల్లిలో కురిసిన భారీ వర్షం వలన గ్రామకార్యదర్శి ఎన్ రవికిషోర్ పంచాయతీ సిబ్బంది దేవరపల్లి వీధులలో పర్యటించి కార్యక్రమాలను పరిరక్షించారు. జేసీబీతో డ్రైన్లు పూడికతీతలు తీయించారు.

విధుల్లోకి 34 మంది కొత్త ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలంలో వివిధ పాఠశాలలలో ప్రభుత్వంచే నూతనంగా నియమించబడ్డ ఉపాధ్యాయులు 34 మంది సోమవారం విధులలో చేరినట్లు మండల విద్యాశాఖ అధికారులు ఎం తిరుమల దాసు కె.ఆర్.ఎస్ వివి అప్పారావు తెలిపారు. 34 మంది ఉపాధ్యాయులలో 30 మంది ఉన్నత పాఠశాలలో 4గురు ప్రాథమిక పాఠశాలలలో విధులలో చేరినట్లు వారు తెలిపారు. విధులలో చేరిన వారికి మండల విద్యాశాఖ తరపున శు భాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు ఉత్తమ విద్యను అభ్యసించి వారి విద్యా ప్రమాణాలు పెంపొందించడానికి కృషి చేయాలన్నారు

బాధితకుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కడియం : కడియం మండలం, కడియపులంక పంచాయతీ, వెంకాయమ్మ పేట గ్రామానికి చెందిన కర్రి సత్యనారాయణ ద్విచక్ర వాహనంపై భార్య ఇద్దరు పిల్లలతో కలిసి రంపచోడవరం వెళుతుండగా గోకవరం దగ్గర గుర్తు తెలియని వాహనం వెనకనుంచి ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. బాధితులు కాకినాడ ఎమర్జెన్సీ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నట్లు తెలుసుకున్న కడియపులంక ఉప సర్పంచ్ పాఠంశెట్టి వెంకట రామారావు (రాంజీ) బాధితులను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం పదివేలు ఆర్థిక సాయం చేసినట్లు రాంజీ తెలిపారు. పట్టా బాలు, వారా నగేష్, గొడ్డి సూర్యచంద్ర పాల్గొన్నారు.

కల్తీ మద్యంపై సీబీఐ విచారణ చేయాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: కల్తీ మద్యంపై సీబీఐ విచారణ జరిపించాలని గోపాలపురం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర హెూంశాఖ మాజీ మంత్రి తానేటి వనిత డిమాండ్ చేశారు. దేవరపల్లిలో సోమవారం ఎక్సైజ్ కార్యాలయం వద్ద కల్తీ మద్యంపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తానేటి వనితమాట్లాడుతూ తమ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు ఎక్సైజ్ కార్యాలయం వద్ద కల్తీ మద్యంపై ధర్నాలు, నిరసనలు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కల్తీ సారావలన అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వమే మద్యం షాపులు నిర్వహించి క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానం నాణ్యమైన మద్యం అందజేశామని తెలిపారు. వీధి వీధిన బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి గుడి బడి వ్యత్యాసం లేకుండా చేస్తున్నారన్నారు ప్రభుత్వ సిట్ కాదు సీబీఐ దర్యాప్తు చేయాలని వనిత డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులకు వివిధ డిమాండ్లతో కూడిన వినత పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి గోపాలపురం ఎంపీపీలు కేవీకే దుర్గారావు, ఉండవల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఏఎంసీ చైర్మన్లు గన్నమని జనార్ధనరావు, నరహరిశెట్టి రాజేంద్రబాబు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు వెలగా శ్రీరామ్మూర్తి, వెల్లంకి సుబ్రహ్మణ్యం, రామ్మోహన్‌రెడ్డి, ముల్లంగి శ్రీనివాసరెడ్డి, బంక అప్పారావు, నియోజకవర్గంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : ప్రజలు అందజేసే ప్రతీ అర్జీని పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్ అధికారులకు సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం నిర్వహించగా.. మొత్తం 14 అర్జీలు వచ్చాయి. వీటిలో ఇంజనీరింగ్‌కి సంబంధించి 4, రెవెన్యూకి సంబంధించి ఒకటి, టౌన్ ప్లానింగ్ కి సంబంధించి 4, పబ్లిక్ హెల్త్‌కి సంబంధించి 2, వార్డు సచివాలయాలకు సంబంధించి 2, మెప్మాకి సంబంధించి ఒకటి ఉన్నాయి. ప్రజలు ఇచ్చే అర్జీల విషయంలో పూర్తి స్పష్టతతో వ్యవహరించాలని అదనపు కమిషనర్ సూచించారు. ఫిర్యాదులు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబంధిత శాఖకు ఎండార్స్ చేసి పంపాలని ఆదేశించారు. అర్జీకి సంతృప్తికర పరిష్కారం చూపినప్పుడే ఆన్ లైన్ పోర్టల్ లోని సిటిజన్ బెనిఫిటెడ్ ఆప్షన్ లో నమోదు చేయాలన్నారు. 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి అర్జీల స్థితిగతులను ప్రజలు తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సెక్రటరీ జి.శైలజావల్లి, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, ఎంహెచ్ఓ వినూత్న, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, మేనేజర్ ఎండి అబ్దుల్ మలిక్, రెవిన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు, అన్ని విభాగాల హెచ్ఓడీలు, అధికారులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు చేపట్టాలి

విశాలాంధ్ర - సీతానగరం: లబ్ధిదారులు గృహ నిర్మాణాలు చేసే విధంగా పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ ఎమ్ భారతి అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఎంపిడిఓ ఎమ్ భారతి, ఏఓ సుబ్రమణ్యం, అదనపు బాధ్యతలు చేపడుతున్న ఏఈ సుబ్రమణ్యం మండల వ్యాప్తంగా జరుగుతున్న గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎంపీడీవో భారతి మాట్లాడుతూ గృహ నిర్మాణాల్లో మండలం వెనుకబడి ఉందని, అధికారులు అవసరమైన చర్యలు చేపట్టి లబ్ధిదారులు గృహ నిర్మాణాలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది నిరసన కార్యక్రమంలో ఉండడం వల్ల పంచాయితీ కార్యదర్శిలు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఆటో డ్రైవర్లపై ప్రభుత్వానికి గౌరవం

విశాలాంధ్ర - రాజానగరం : ఆంధ్రప్రదేశ్‌లోని ఆటో డ్రైవర్లు అంటే ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఎనలేని గౌరవం ఉందని, ఆటో డ్రైవర్లు అందించిన దసరా కానుకే ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి అన్నారు. రాజానగరం మండలంలోని దివాన్ చెరువు గ్రామంలో ఆటో డ్రైవర్లు నేతృత్వంలో ఆనందోత్సావ వేడుకలు సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రుడా ఛైర్మన్, నియోజకవర్గ టీడీపీ అధ్యక్షులు బొడ్డు వెంకట రమణ చౌదరి, ఆటో డ్రైవర్లుతో కలిసి దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధికి ఎన్డిఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. 'రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన నేపథ్యంలో, ఆటో డ్రైవర్ల జీవనోపాధికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి ఈ ఆర్థిక సాయాన్ని ప్రకటించి, ఇచ్చిన మాట ప్రకారం దసరా కానుకగా రూ:15,000 జమ చేయడం జరిగిందన్నారు. ఆటో డ్రైవర్లు పాలాభిషేకం చేయడం తమపట్ల ప్రజలకు ఉన్న ప్రేమకు, ప్రభుత్వ పాలనపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం మరిన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గంగిశెట్టి చంటిబాబు,తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కందుల బాబు రాయుడు,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వంక మల్లిఖార్జున స్వామి,జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ సెక్రటరీ ఖండ వల్లి లక్ష్మీ,సీనియర్ నాయకులు దేశాల శ్రీను, జనసేన గ్రామ అధ్యక్షులు యర్రంశెట్టి శ్రీను, కూటమి నాయకులు,ఆటో యూనియన్ సభ్యులు, డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి ఎమ్మెల్యే వితరణ

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : రాజమహేంద్రి మహిళ కళాశాలలో చదువుతున్న 40వ డివిజన్‌కు చెందిన సున్నం భార్గవి రాష్ట్ర స్థాయి మహిళ క్రికెట్ పోటీలకు ఎంపికైంది. బౌలింగ్‌ను అద్భుతంగా చేసే సదరు క్రీడాకారిణి ఆర్థికంగా ఇబ్బంది పడుతోంది, కనీసం కాళ్లకు సరైన షూ లేదని సదరు డివిజన్‌కు చెందిన టీడీపీ నాయకులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఒక జత షూ అందించడంతో పాటు ఆ క్రీడా కారిణికి కావాల్సిన ఆర్థిక సహాయాన్ని తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున అందిస్తామని హామీ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు కావాల్సిన ఫీజులు చెల్లించడం, క్రీడా కారులను ప్రోత్సహించడం తమ ట్రస్టు ఆనవాయితీగా చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మజ్జి రాంబాబు, కాశీ నవీన్ కుమార్, యిన్నమూరి దీపు, శెట్టి జగదీష్, మొకమాటి సత్యనారాయణ, మదన్ సింగ్, సింహా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ఎరువులు వాడకంతో ఎండు తెగులు

విశాలాంధ్ర - సీతానగరం: వరి పంటలో అధికంగా ఎరువులు వాడకం వల్లే బాక్టీరియా ఎండు తెగులు అధికంగా వస్తుంది అని మారుటేరు వ్యవసాయ శాఖ పరిశోధన శాస్త్రవేత్త మానుకొండ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం చిన్నకొండెపూడి గ్రామపంచాయతీ పరిధిలో వ్యవసాయ క్షేత్రాలను మండల వ్యవసాయ అధికారిని గౌరీదేవి ఆధ్వర్యంలో డి అర్‌సిఏడిఏ జయరామలక్ష్మి, శాస్త్రవేత్త శ్రీని వాసరావు వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. రైతు సేవ కేంద్రంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త రైతులతో మాట్లాడుతున్న వరి పొలాలలో అధికంగా నత్రజానీ వాడకం వలన బ్యాక్టీరియా ఎండు తెగులు వస్తుందని అన్నారు. ఈ బ్యాక్టీరియా సోకిన పొలాల నుండి నీటిని కిందకు వదిలిన ఆ నీటి ద్వారా వేరే పొలాలకు ఈ తెగులు సోకుతుందని సూచించారు. ఈ ఎండు తెగులు నివారణకు ఎటువంటి రసాయనిక ఎరువులు లేవని అన్నారు. వీటి నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకుంటే తెగులును నివారించవచ్చునన్నారు. బాక్టీరియా ఎండు తెగులను తట్టుకునే వరి రకాలను రైతులు సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏలు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కడియం : సంపాదించిన దాంట్లో కొంతశాతాన్ని వెచ్చించి సేవా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా మానసిక సంతోషాన్ని పొందుతున్నట్టు టీవీసీ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, నర్సరీ అధినేత తాడాల చక్రవర్తి పేర్కొన్నారు. రాజమహేంద్రవరంలో ఒక నిరుపేద విద్యార్థి ఫీజులు చెల్లించలేక పడుతున్న ఇబ్బందులు ఆయన దృష్టికి రావడంతో సోమవారం ఆ బాలుడికి తన ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా చక్రవర్తి ఆర్థిక సాయం చేశారు. తనకు సహకారం అందించిన ట్రస్టు అధినేత చక్రవర్తికి విద్యార్థి భరత్ కృతజ్ఞతలు తెలిపాడు.

ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - కొత్తపేట : ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు కొత్తపేట ఎస్సై జి సురేంద్ర తెలిపారు. వివరాల్లోకి వెళ్తే మండలంలోని పలివేల గ్రామం శేరేపాలెంకు చెందిన అరిగెల నాగభూషణం (34)వ్యవసాయ కూలీ పని చేసుకుంటూ జీవనోపాధి సాగిస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం మద్యం సేవించి ఇంటికి వచ్చి తన పడకగదిలోకి వెళ్లి తలుపులు వేసుకున్నాడు. ఇంతలో తన భార్య చూసి ఇంటి పక్కనే ఉన్న వారిని పిలిచింది. వారు వచ్చేసరికి ఆ గదిలో ఉన్న ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు వైద్య పరీక్షలు జరిపి చనిపోయినట్లు నిర్ధారించారు. ఈ సంఘటనపై మృతుని చిన్నన్నా చిన్న సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ విడుదల

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ పోటీల బ్రోచర్‌ను మండల విద్యాశాఖ అధికార్లు పివి వరప్రసాద్ రావు, ఎ సత్యన్నారాయణ ఆవిష్కరించారు. జిల్లా జనవిజ్ఞాన వేదిక ఉపాధ్యక్షుడు డాక్టర్ శ్యామ్ జాదుగర్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో అక్టోబర్ 18న మండల స్థాయిలో నవంబర్ 1న జిల్లా స్థాయిలో నవంబర్ 23న రాష్ట్రస్థాయిలో డిసెంబర్ 12, 13, 14న చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అనుమతి ఇచ్చిందన్నారు. యుటిఎఫ్ గౌరవాధ్యక్షుడు ప్రసాద్, ఎం రవి, యూటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.P. No. 26/2025

Between:

1. Bejjavarapu Peter Paul, S/o. Jaganadham, aged about 45 years, Business, R/o. D.No. 104-10-364/1, Near Vinayaka Temple, Satlite City, Namavaram, Hukumpeta, RJY.

2. Bejjavarapu Bhagya Ratnam, W/o. Bejjavarapu Peter Paul, aged about 45 years, Business, R/o. D.No. 104-10-364/1, Near Vinayaka Temple, Satlite City, Namavaram, Hukumpeta, RJY. ***...Petitioners***

AND

1. Chichari Subba Rao
2. Chichari Ganga Raju
3. Palli Durga Prasad
4. Pucha Govinda Reddy
5. Pettimi Uma Shankar
6. Yerra Srinivasu
7. Vasa Satyanarayana
8. Daraboyina Venkata Ramana
9. Vasamsetti Gowtham Raju
10. Tavva Raju
11. Girish Bai
12. Satish Andoderia
13. N.V.Khanna
14. Harsha Vardhan
15. Adarsh
16. Kathipalli Stevenson
17. Kalla Sathibabu
18. The Manager, Blue Pearl Export, Gujarat
19. The Manager, Sri Surya Pipe Industries, Prathipadu
20. Dwivek Agarwal

...Respondents

పై గ్రంధములో పిటీషనరు/ డెటరు తనకు గల అప్పులు చెల్లించు శక్తి లేదని ఇన్సాల్వెంటుగా/ దివాళాదారుగా డిక్లేరు చేయమని కోరుచూ పై పిటీషను దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంట్లుకు గాని, ఎవరికైనా పై గ్రంధములో ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల ది. **23-10-2025వ తేదీన** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని ఉదయం **గం॥ 10.30 ని॥లకు** హాజరై వారికి గల అభ్యంతరములు పై కోర్టు వారి ఎదుట మనవి చేసుకోవలెను. కావున ఎల్లరుకు తెలియపర్చడమైనది.

అవధానుల సుబ్బారావు

రాజమండ్రి అడ్వకేటు, రాజమండ్రి

12-10-25 సెల్:9440749548

సేకరించిన స్థలాలు పేదలకు ఇవ్వరా?

విశాలాంధ్ర - పిఠాపురం : పట్టణపరిధి 5030 మందిబాదితులకు పట్టాలు ఇచ్చి స్థలాలు చూపించకుండా ఉన్నా స్థలాలను నిరోపాయంగా వదిలేయడంపై కబ్జాదారులు కన్నుపడే అవకాశం ఉందని అద్దె ఇంటిలో ఉండేవారు దరఖాస్తు దారులు చాలా ఇబ్బందు పడుతున్నారని, అధికారులు ఈ స్థలాల విషయంలో స్పష్టతలేదని, సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నారని ప్రజలతో ఓట్లు వేయించుకుని విజయవాడకే పరిమితం అయిపోతున్న ఎమ్మెల్యే పిఠాపురం ప్రజలు బాధలుపట్టవా అని సోమవారం స్థానిక పాండా కార్యాలయంలో సీపీఐ నాయకులు ఇండ్ల స్థలాలు బాదితులతో కలసి పీడీకి ఇండ్ల స్థలాల బాధితులు ఆవేదనను తెలిపారు. ఈసందర్భంగా రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం కంటే అధికారులు కంటే సిపిఐ పార్టీగానే ప్రజలపక్షన్న విరామంలేకుండా పనిచేస్తుంటే ఓట్లు వేయించుకుని పదవి పొందిన ఎమ్మెల్యేకి సిగ్గుగాలేదని మండిపడ్డారు. మీరు ఇండ్ల స్థలాలు తక్షణమే ఇవ్వకపోతే ఎన్నికలో మీరు ఇచ్చిన రెండు సెట్లు హామీ సిపిఐ బాధ్యత తీసుకుని కొలిసి ఇచ్చే కార్యక్రమం చేపట్టామని తొందరలోనే రాష్ట్ర నాయకులతో ఈకార్యక్రమం పూర్తిచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేతా అరుణా, రజాల నాగేశ్వరరావు, సుజాత, చెరుకూరి లతమ్మ, చెరుకూరి గణపతిమర్రి పాదాలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కంట్రోల్ రూముల ఏర్పాటు

విశాలాంధ్ర - అమలాపురం : విద్యుత్ శాఖ ఉద్యోగులు ఆందోళన చేపడుతున్న నేపథ్యంలో ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా 24 గంటలు, 7 రోజులు నిరంతరంగా విద్యుత్ సరఫరా కొనసాగించేందుకు అన్ని డివిజన్ కార్యాలయాలు, సర్కిల్ కార్యాలయంలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసినట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ బి రాజేశ్వరి తెలిపారు. అందువల్ల, వినియోగదారులు ఎటువంటి సరఫరా అంతరాయం లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైన సందర్భంలో క్రింది కంట్రోల్ రూమ్ నంబర్లకు సమాచారం ఇవ్వవలసిందిగా వినతి. సెంట్రలైజ్డ్ టోల్ ఫ్రీ నంబర్ : 1912, జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ నంబర్ : డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ - 9440904477, డివిజన్ స్థాయి కంట్రోల్ రూమ్ నంబర్లు : అమలాపురం - 9490610101, రామచంద్రపురం - 9490610098, సంప్రదించవలసిన అధికారులు : సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ సర్కిల్, డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ - 9440816382, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టెక్నికల్), సర్కిల్ కార్యాలయం, డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ - 9491049824, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ డివిజన్, అమలాపురం - 9440812588, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ డివిజన్, రామచంద్రపురం - 9440812587, పర్యవేక్షక ఇంజనీర్ ఏపీఈపిడిసిఎల్, ఆపరేషన్ సర్కిల్, డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ తెలిపారు.

కుటీర పరిశ్రమలుగా నకిలీ మద్యం తయారీ కేంద్రాలు

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నకిలీ మద్యం తయారీకేంద్రాలను కుటీర పరిశ్రమలు మాదిరిగా స్థాపించడం జరుగుతుందని మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నకిలీ మద్యం కుంభకోణానికి నిరసనగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం కాకినాడ రూరల్ నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలు మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు సారధ్యంలో కాకినాడలో గల ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ కార్యాలయానికి ర్యాలీగా తరలివెళ్ళి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కురసాల కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నకిలీ మద్యం తయారీకేంద్రాలను కుటీర పరిశ్రమలు మాదిరిగా స్థాపించడం జరుగుతుందని, నకిలీ మద్యం బారినపడి వేలాదిమంది ప్రాణాలు కోల్పోతుంటే కూటమి ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదని అన్నారు. చంద్రబాబునాయుడు, లోకేష్‌ల కనుసన్నాల్లోనే ఈ ఘోరమంతా జరుగుతుందని, తెలుగుదేశం పార్టీ నాయకులే స్వయంగా విక్రయాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిశీలకులు వమ్మి రఘురామ్, స్టేట్ ఎగ్జికుటివ్ కౌన్సిల్ మెంబెర్స్ బెజవాడ సత్యనారాయణ, గోపిశెట్టి బాబ్జి, అంగూరి లక్ష్మి శివకుమారి, మాకినీడి శేషుకుమారి, పంతం ఇందిర, జమ్మలమడక నాగమణి, రామదేవు చిన్న, పుల్ల చందు, పెదపాటి నాగబాబు, కడియాల చిన్న, కొప్పిశెట్టి గణేష్, అనుసూరి ప్రభాకర్, కరీం బాషా, పబ్బినీడి పాపారావు, ఉబా శ్రీను, సారా రాజేష్, కొల్లా భాస్కర్, గింజాల నాగేశ్వరావు, కర్రి చక్రధర్, తోటకూర శ్రీనివాస్, కోరాడ దుర్గాప్రసాద్, దౌలూరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల మన్ననలు పొందాలి

విశాలాంధ్ర - తాళ్లపూడి : వినియోగదా రులకు మంచి సేవలు అందించి సంస్థ అభివృద్ధి కి అడుగులు వేయలని పలువురు అతిధులు కోరారు. తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామంలో నూతనంగా చేపట్టిన జశ్వంత్ వాటర్ సర్వీసింగ్ అండ్ లైవ్ ఫిష్ వ్యాపారసంస్థను మండలంలోని అన్నదేవరపేటకు చెందిన యువనేత అల్లూరి విక్రమాదిత్య, మాజీ శాసనసభ్యులు టివి రామారావు, అన్నదేవరపేట సొసైటీ అధ్యక్షులు జీవి ప్రసాద్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి, కొత్త వ్యాపారాన్ని ప్రారంభించి లాభాల దిశగా అడుగులు వెయ్యాలని పూలపల్లి బాలకృష్ణను మనస్ఫూర్తిగా ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు, శ్రేయోభి లాషులు, కుటుంబసభ్యుల మధ్యన సందడిగా ప్రారంభోత్సవం చేశారు. స్థానిక నాయకులు దత్తుడు అనే లక్ష్మణరావు, చెవురి బంగార్రాజు, రాము, బీజేపీ బాలకృష్ణ, విత్తం నాని తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - సీతానగరం: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఎమ్ భారతి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో తొమ్మిది అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ భారతి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 3 విద్యుత్ , 2 రెవెన్యూ, 2 అర్ ఎస్ బి, 2 పంచాయతీ సంబంధిత సమస్యలపై అర్జీలు వచ్చాయన్నారు. వీటిని సంబంధిత శాఖ అధికారులకు బదిలీ చేసి సాధ్యమైనంత త్వరగా అర్జీలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

కుండపోత వర్షం

విశాలాంధ్ర- గోపాలపురం : ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో మండలంలో సోమవారం తెల్లవారుజాము నుండి విస్తారమైన కొండపూత వర్షం కురవడంతో రహదారులు జలమయమైనాయి. ఈ ఏడాది వర్షాకాలంలో సోమవారం అత్యధికమైన వర్షం కురిసినట్లుగా రైతులు ప్రజలు చెబుతున్నారు. ఈ సందర్భంగా సహాయ గణాంకాధికారి చూడాల వెంకటేశ్వరరావును సంప్రదించగా మిల్లీమీటర్ల వర్షపాతం నేడు నమోదయ్యిందన్నారు. తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి గ్రామీణ పల్లె ప్రాంతాల్లోని వీధులన్నీ వర్షపు నీటితో ప్రవహించాయి. విద్యార్థులు సైతం వర్షపు నీటిలోనే స్కూళ్లకు యధావిధిగా వెళ్లిపోయారు. అయితే గ్రామాలలో చాలా చోట్ల డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న కారణం చేత మురికి నీరు డ్రైనేజీల నుంచి రోడ్లపైకి వచ్చి లోతట్టు వర్షపు నీరు ప్రవేశించి కొన్ని ప్రాంతాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

బాధితులకు స్వచ్ఛంద సంస్థ వస్తువుల వితరణ

విశాలాంధ్ర - కడియం : కడియం పెద్ద చెరువు సమీపంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాద బాధితులను బాధ్యతా సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు నేతృత్వంలో సభ్యులు సోమవారం బాధితులకు దుస్తులు, బియ్యం, వంట సామాన్లు, పప్పులు ఇతర గృహోపకరణాలు అందించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ యువకులు ఎంతో సాహసంతో కాలిపోతున్న గ్యాస్ సిలిండర్‌ను చాకచక్యంగా బయటికి తీసుకొచ్చి ప్రమాదాన్ని కొంతమేర నిలువరించగలిగారని, లేకపోతే చుట్టూ ఉండే మరికొన్ని తాటాకిళ్లకు అగ్ని శకలాలు తాకి ప్రమాదం మరింత పెద్దదయ్యేదని పేర్కొన్నారు. అధికారులు తక్షణం స్పందించి ప్రభుత్వం తరపునుంచి ఆదుకోవాలని దాతలు, స్వచ్ఛంద సంస్థలు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధ్యత సభ్యులు చిలుకూరు శ్రీనివాస్, సర్కార్ భాషా, పున్నమిరాజు వీర్రాజు, కడియం గణేష్, సూరిశెట్టి వెంకట్లు, కామిరెడ్డి దుర్గారావు, బైరశెట్టి బాబ్జి, రావిపాటి శ్రీను పాల్గొన్నారు.

పోస్ట్‌మాన్ క్లాస్‌ఫోర్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా చెల్లుబోయిన

విశాలాంధ్ర - మండపేట : రామ చంద్రపురం బ్రాంచ్ పోస్ట్ మెన్, క్లాస్ ఫోర్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా రామ చంద్రపురంలో జరిగిన ఎన్నికల్లో మండపేట తపాలా కార్యాలయంలో పనిచేస్తున్న చెల్లుబోయిన శ్రీనివాస్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పెన్షనర్ల ఉద్యోగ సంఘం నాయకుడు టి పుల్లేశ్వరరావు సాలువతో సత్కరించి అభినందించారు. పోస్ట్‌మ్యాన్, క్లాస్ ఫోర్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని సూచించారు. సంఘం నాయకులు కొండపల్లి సూర్యనారాయణ, ఎండి మౌలానా షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

వడ్డేపై పోలీసుల నిరంకుశ వైఖరి

విశాలాంధ్ర - మండపేట : కేంద్ర వ్యవసాయశాఖ మాజీ మంత్రి, ఎస్‌కేఎం రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభ నాద్రీశ్వరరావుపై పోలీసులు ప్రదర్శించిన అనుచిత, నిరంకుశ వైఖరి కరెక్ట్ కాదని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విజయనగరం జిల్లా అడ్డతీగలలో 113 రోజులుగా జిందాల్ బాధిత రైతులు సాగిస్తున్న ఉద్యమానికి సంఘీభావం తెలియ జేయడానికి వెళ్లిన వడ్డే శోభనాద్రీశ్వరరావును రైతుల దీక్షా శిబిరానికి వెళ్లనీయకుండా పోలీసులు రహదారిపైనే రెండు గంటలపాటు అడ్డగించారని అన్నారు. 81 ఏళ్ల వయసులోనూ తీవ్ర అనారోగ్య సమస్యలను సైతం పట్టించు కోకుండా రైతుల న్యాయ పోరాటానికి మద్దతు తెలిపేందుకు వెళ్లిన వడ్డే శోభనాద్రీశ్వరరావును అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి అవమానమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల ఈ అప్రజాస్వామిక ప్రవర్తనపై ప్రభుత్వం వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున తాము ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజా స్వామ్యవాదులు, రైతు సంఘాల నాయ కులు, అఖిలపక్ష నేతలు ఈ నిరంకుశ వైఖరిని ఖండిం చాలని కామన ప్రభాకరరావు పిలుపు నిచ్చారు.

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

విశాలాంధ్ర - కొత్తపేట : ఆత్రేయపురం మండలం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి 13వ వార్షిక బ్రహ్మోత్స వాల సందర్భంగా వాడపాలెం గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు, దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ముదునూరి వెంకటరాజు ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఎమ్మెల్యే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా సాయంత్రం 6 గంటల నుంచి ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు.

సమస్యలు పరిష్కరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానందహాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జేసీ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మానీషా, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, సీపీవో పీ త్రినాథ్, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎస్ శ్రీధర్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ శ్రీనివాసులతో కలిసి హాజరై ప్రజల నుంచి వినతులను, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, ఆటో డ్రైవర్ల సేవలో వంటి అంశాలకు చెందిన మొత్తం 353 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో అందిన దరఖాస్తులు, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఆయా శాఖల్లో నమోదైన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి రాలే ని అర్జిదారులు, వారి యొక్క అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. అర్జీ దార్లు వారి యొక్క అర్జీల యొక్క స్థితి తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను తక్షణమే పరిష్కరించాలి : సుధాకర్

విశాలాంధ్ర - కాకినాడ : పీజీఆర్ఎస్‌లో వచ్చే ప్రజా సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కెటి సుధాకర్ అధికారులకు ఆదేశించారు. సోమవారం, నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అదనపు కమిషనర్ సుధాకర్ పాల్గొని, నగర నివాసుల నుండి సమస్యల అర్జీలను స్వీకరించారు. అర్జీలను సంబంధిత అధికారులకు తక్షణమే అందించి పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కాకినాడ నగరం నుంచి ఏడుగురు అర్జీదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అదనపు కమిషనర్ ముందు ఉంచారు. వీటిలో ప్రధానంగా తాగునీటి సమస్య, ఇల్లు పట్టాల సమస్య, కుక్కల బెడద, శానిటేషన్ సమస్యలపై అర్జీలు అందాయి. ఉదయం 9:30 నుంచి 10:30 వరకు 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమంలో ఆరుగురు ఫోన్ ద్వారా తమ సమస్యలను తెలియజేశారు. ఎస్ఈ వెంకట్రావు, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి చరణ్, మేనేజర్ సీతారాం, టిపిఆర్ఓ శైలజ, అకౌంటెంట్ రామశాస్త్రి ఏఈలు, డీఈలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవాడు చేసుకోవాలి

విశాలాంధ్ర - కాకినాడ : సేవగుణంతో ముందుకు వెళ్లాలని ప్రతి ఒక్కరూ సేవను అలవాటుగా చేసుకోవాలని ఎదుటివారికి సహాయపడటంలోని తృప్తి ఉంటుందని అప్పుడే భగవంతుడు హర్షిస్తాడని హెల్త్ అవేర్స్ సంస్థ అధ్యక్షులు అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 106 గవర్నర్ పెంకే గోవిందరాజు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విచ్చేసి మాట్లాడుతూ ఒక క్లబ్‌లో ఉన్న స్నేహితురాలు రజిని గౌరీ వివాహ సందర్భంగా ఆ సభ్యురాలికి మంచం పరుపు దిండ్లు బీరువా డ్రెస్సింగ్ టేబుల్ వగైరా సామాన్లను సారెగా వారికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా గోవిందరాజు మాట్లాడుతూ మన క్లబ్స్ చేసే సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కాకినాడలో ఉన్న క్లబ్స్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సభ్యులను కోరారు. కార్యక్రమంలో అలయన్స్ సౌత్ ఇండియా మల్టిపుల్ కౌన్సిల్ కోశాధికారి వనం శ్రీనివాసరావు, క్యాబినెట్ కార్యదర్శి పెంకే శివప్రసాద్, కాకరపల్లి శ్రీనివాసరావు, మేము సైతం మీకోసం అధ్యక్షులు గణేష్, శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే వెంకటేష్ బాబు పాల్గొన్నారు.

వీరాస్వామికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరం పాలెం ఆదిత్య యూనివర్సిటీ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న "దాసరి వీరాస్వామి" హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ సాధించినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంవిఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఐటి విభాగం ప్రొఫెసర్ డా ఎవి కృష్ణ ప్రసాద్ నేతృత్వంలో దాసరి వీరాస్వామి సమర్పించిన 'థీసిస్ శీర్షిక : 'అనలైజింగ్ స్టూడెంట్ అడాప్ట్ బిలిటీ ఇన్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ యూజింగ్ మెషిన్ లెర్నింగ్ అల్గోరిథమ్స్' అనే అంశంపై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. డా.దాసరి వీరాస్వామి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య అధినేత, యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్ శేషారెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రో ఎంబి శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ డా ఎస్ రమాశ్రీ, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డా రవి తంగజన్, రిజిస్ట్రార్ డా జి సురేష్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విభాగాధిపతి ,వివిధ విభాగాల విభాగాధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది వీరాస్వామికు అభినందనలు తెలిపారు.

ఆదిత్య యూనివర్సిటీలో కిరణ్ అబ్బవరం సందడి

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ. K- RAMP కిరణ్ అబ్బవరం, యుక్తి తరేజా జంటగా నటించిన ఈ సినిమాను జైన్స్ నాని దర్శకత్వం వహించారు. ఈ చిత్రం అక్టోబర్ 18న థియేటర్లలో విడుదల కానుంది. సాయి కుమార్, వెన్నెల కిషోర్ చంద్రికారవి నటించిన ఈ చిత్రం ప్రమోషన్‌లో భాగంగా ఆదిత్య యూనివర్సిటీకి వచ్చిన కిరణ్ అబ్బవరంకు యూనివర్సిటీ డిప్యూటీ ప్రొ.ఛాన్సలర్ డా మేడపాటి శ్రీనివాసరెడ్డి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించిన హీరో ఆదిత్యతో తనకు ప్రత్యేక అను బంధం ఉందని ఆదిత్య అంటే తన సొంత సంస్థగా భావిస్తానని అన్నారు. 18న థియేటర్ లలో సందడి చేయనున్న తన K- RAMP మూవీ అందరూ థియేటర్‌లోనే చూసి అఖండ విజయం అందించాలని కోరారు. ఆదిత్య ప్రో ఛాన్సలర్ డా నల్లమిల్లి సతీష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆదిత్య యూనివర్సిటీలో చిత్ర ప్రమోషన్‌కు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. హీరోను ఆనందంలో విద్యార్థులు ఉత్సాహంగా సెల్ఫీలకు, ఫోటోలకు ఎగబడటంతో క్యాంపస్‌లో సందడి వాతావరణం నెలకొంది. డీన్‌లు డా డి కిషోర్, ప్రో వి సత్యనారాయణ, హాస్టల్ ఇంచార్జ్ జి హరీష్ రెడ్డి పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర - జగ్గంపేట : సోమవారం వారపు సంతలో జ్యోతుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రతివారం జరుగుతున్న అన్న క్యాంటీన్ సంతర్పణలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొని అన్నసంతపన చేశారు. జగ్గంపేటకు చెందిన సాయిరాం స్టిల్స్ అధినేత గుణ్ణం వెంకటేశ్వరరావు ఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి సోమవారం జగ్గంపేటలోని అన్నదాన కార్యక్రమ ఏర్పాట్లు జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. ఇప్పటివరకు ప్రతి వారం అన్నదాన ఏర్పాటులకు ఆర్థిక సహారా అందించిన ప్రతి ఒక్కరికి తెదేపా పార్టీ రుణపడి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన సంబోధిం చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, కొత్త కొండబాబు, జగమెద సొసైటీ చైర్మన్ బుర్రి సత్తిబాబు, అలాగే జగనన్న సొసైటీ చైర్మన్ ఉప్పలపాడు చౌదరి, నంగన శ్రీను, మండపాక అప్పన్న దొర, పాల్గొన్నారు.

జీఎస్టీ పై నేడు ప్రత్యేక సమావేశం

విశాలాంధ్ర - పెదపూడి : అనపర్తి ఎస్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో మంగళవారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి జీఎస్టిపై సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో గెయిల్ డిప్యూటీ కలెక్టర్, అనపర్తి కాన్స్టిట్యూషనల్ ప్రత్యేక అధికారి ఎం రాజా రమేష్ కుమార్, నియోజకవర్గంలోని అనపర్తి, రంగంపేట, బిక్కవోలు, పెదపూడి ఎంపీడీవో, తాహసిల్దార్లు, ఇతర మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్య దర్శులు, సచివాలయ సిబ్బందితో పాటు జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, నీటి సంఘం అధ్యక్షులు, ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు, వర్తక సంఘం సభ్యులు పాల్గొంటారన్నారు.

విధుల్లోకి 14 మంది నూతన ఉపాధ్యాయులు

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలోని అన్ని యాజమాన్యాలకు సంబంధించి 14 మంది నూతన ఉపాధ్యాయులు మండలంలో జాయిన్ అయినట్లు సోమవారం ఎంఈఓ కెహెచ్ నాయక్ తెలిపారు. ఉప్పలపాడు ఉన్నత పాఠశాలకు 05, ఎల్లమెల్లి ఉన్నత పాఠశాలకు 02, తాళ్లూరు ఉన్నత పాఠశాలకు 02, మల్లేపల్లి ఉన్నత పాఠశాలకు 03, రామయ్యపాలెం పాఠశాలకు 01, మల్లేపల్లి ప్రాథమిక పాఠశాలకు 01 జాయిన్ అయ్యారన్నారు. ఈనెల 03 నుండి 10 వరకు శిక్షణ కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఉపాధ్యాయులు పాఠశాలలో జాయిన్ అవ్వడం జరిగిందన్నారు. మండల పరిషత్ సంబంధించిన ఉపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలోనూ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సంబంధించిన ఉపాధ్యాయులు సదురు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సోమవారం రిపోర్ట్ చేయటం జరిగిందని ఎంఈవో నాయక్ తెలిపారు.

బాణసంచా దుకాణాల దరఖాస్తులు స్వీకరణ

విశాలాంధ్ర - పెదపూడి : దీపావళి పురస్కరించుకుని పెదపూడి మండలంలో బాణసంచా దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తహసీల్దార్ సీతాపతిరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు పోలీస్, అగ్నిమాపక శాఖల నుంచి ఎన్‌ఓసి పొందిన తర్వాత మాత్రమే బాణసంచా దుకాణానికి దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. మూడు రోజులకు మాత్రమే అనుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

మహిళా డైరీ సాధికార సంఘాల ఏర్పాటుపై అవగాహన

విశాలాంధ్ర - తాళ్ళరేవు : తాళ్ళరేవు మండలం పోలేకుర్రు గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మహిళా పాడి రైతులకు మహిళా డైరీ సాధికార సంఘాల ఏర్పాటు పై అవగాహన సదస్సు స్థానిక పశువైద్య అధికారి రమణమూర్తి అధ్యక్షతన స్థానిక పాలు కేంద్రం వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏడిలు డాక్టర్ నిర్మల, డాక్టర్ రామచంద్రరావు, టీడీపీ మండల అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ (బాబి)లు హాజరై మాట్లాడు తూ రాష్ట్రంలో పాల ఉత్పత్తులు పెంపొందించటానికి మహిళా పాడి రైతులు సాధికార సంఘాలను కూటమి ప్రభుత్వం పశు సంవర్ధక ఆసుపత్రిలో పరిధిలో ఏర్పాటు చేస్తుందన్నారు. నేరుగా డైరీల ద్వారా పాలును కొనుగోలు చేసి మహిళా రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం తోడ్పాటును అందిస్తుందని తెలిపారు.

జలమయమైన రోడ్లు

విశాలాంధ్ర - రాజానగరం : బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాజానగరం మండల వ్యాప్తంగా సోమవారం వేకువ జాము నుంచి ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వాన కురిసింది. దీంతో ఏడిబి రోడ్డు, వివిధ రోడ్లు జలమ యమయ్యాయి. ఉదయాన్నే కార్యాలయాలకు వెళ్ళే ఉద్యోగులు, ప్రయా ణికులు, కళాశాల విద్యార్థులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఉరుములు, మెరుపుల శబ్దాలకు జనం హడలెత్తి పోయారు. ఇళ్ల నుంచి బయటకు రాలేకపోయారు. వాతావరణశాఖ అధికా రులు వెల్లడించిన నివేదిక ప్రకారం 28.2 మిల్లీ మీటర్ల వర్షం నమోదైంది.దీంతో ప్రైవేట్ పాఠశాలలు సెలవు ప్రకటించారు.

కల్తీ మద్యంపై సీబీఐ విచారణ చేపట్టాలి : వైసీపీ

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : కల్తీ మద్యం తయారీ అమ్మకాలపై సీబీఐ ఎంక్వయిరీ వెయ్యాలని రాజమండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ డిమాండ్ చేశారు. సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కల్తీ మద్యం అరికట్టాలని కోరుతూ రాజమండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్‌రామ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి కటారి నగర్ రామాలయం సెంటర్‌కు చేరుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మానవహారం నిర్వహించి, రాస్తారోకో చేశారు. చంద్రబాబు దాహానికి నకిలీ మద్యంతో ప్రజలు ప్రాణాలుబలి, మా కొద్దు బాబు మాకొద్దు ఎన్ బ్రాండ్ మాకొద్దు బాబు, నాణ్యమైన మద్యం అంటే నకిలీ మద్యమా, రాష్ట్రంలో కుటీర పరిశ్రమలాగా నకిలీ మద్యం తయారీ కేంద్రాలు అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబు చిత్రపటానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు మద్యాభిషేకం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. రాజమండ్రి ప్రకాష్ నగర్‌లో ఉన్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద ఆందోళన చేసి ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నకిలీ మద్యం తయారుచేసి అమ్మకాలు నిర్వహిస్తున్న నకిలీ మద్యం స్కామ్ పై సిబిఐ తో దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు . ప్రజల ప్రాణాలను హరిస్తున్న కల్తీ మద్యం అమ్మకాలను అరికట్టాలని కోరారు. కల్తీ మద్యం తయారుచేసి అమ్ముకాలు చేస్తు పట్టుబడిన వ్యక్తికి 2024 అసెంబ్లీ ఎన్నికలలో తంబాలపల్లి నియోజకవర్గంలో పోటీ చేసే విధంగా టిడిపి పార్టీ బి ఫారం ఇచ్చిందని తెలిపారు. టిడిపి నాయకులు కోవర్ట్ లకు బి ఫారం ఇస్తారా అని ప్రశ్నించారు. అతనికి బి ఫారం ఇవ్వడమే కాకుండా అతని గెలుపు కోసం కోట్లాది రూపాయలు నిధులు కేటాయించారని విమర్శించారు. సిగ్గు లేకుండా వైసిపి పార్టీ కోవర్ట్ లు అని అంటారా ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పార్టీలో ఎంపీలుగా గెలిచిన మాగుంట శ్రీనివాస్ రెడ్డి, వేమూరి ప్రభాకర్ రెడ్డి, లావు శ్రీకృష్ణ దేవరాయలు అనేకమంది తెలుగుదేశం పార్టీలో చేరారని, ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా పనిచేస్తున్నారని వారంతా వైసీపీ కోవర్టులా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీ అమ్మకాలపై సిబిఐ చేత నిజాయితీగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నూతన జీఎస్టీపై అవగాహన

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ఎన్డీఏ ప్రభుత్వం నూతన జిఎస్టి 2.0తో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని నిత్యవసర వస్తువుల ధరల్లో వ్యత్యాసంతో ధరలు తగ్గడల ఉంటుందని దీంతో ప్రజలకు కొనుగోలు శక్తి పెరుగుతుందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో వర్తక షాపు యజమానులతో ఎమ్మెల్యే సత్యప్రభ నూతన జీఎస్టీ విధానంపై చర్చించారు. ఎమ్మెల్యే గ్రామ ప్రధాన రహదారిలో ఉన్న షాపులకు నేరుగా వెళ్లి ధరల్లో హెచ్చుతగ్గులను తెలుసుకున్నారు. నూతన జీఎస్టీ విధానంతో కలిగే ప్రయోజనాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించే దిశగా కరపత్రాలను ప్రజలకు అందించారు. ఇప్పటివరకు జీఎస్టీలో నాలుగు స్లాబులుగా పన్ను చెల్లించే విధానాన్ని రెండు స్లాబులుగా మార్చడంతో వ్యాపారరంగం మెరుగవుతుం దన్నారు. దీంతో అన్నివర్గాల వారికి ప్రయోజనం చేకూరుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మేడిశెట్టి సూర్యకిరణ(బాబి) రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు డైరెక్టర్ కొమ్ముల కన్నబాబు, సిబిఎన్ ఆర్మీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ యాళ్ల జగదీష్, ఎ వెంకట్రావు, సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ళ అప్పారావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ వెలుగుల నాని, ఎర్రబత్తుల గోవింద నాయుడు, జనసేన మండల యువ నాయకులు గోపిశెట్టి శ్రీను, అంబటి బుజ్జి, గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతుల పద్మరాజు, వర్తక సంఘం నాయకులు అనంతపల్లి శ్రీను, కనపర్తి శ్రీను, బందయ్య, అంగన్వాడి టీచర్లు, డ్వాక్రా యానిమేటర్లు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

భీమేశ్వరస్వామిని దర్శించుకున్న ఎన్వీ రమణ

విశాలాంధ్ర - సామర్లకోట : పంచారామ క్షేత్రం సామర్లకోట కుమార రామ భీమేశ్వర స్వామి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎన్వి రమణ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భీమేశ్వరాలయానికి చేరుకున్న జస్టిస్ ఎన్వీ రమణకు ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీష్ మోహన్, ఆలయ అర్చకులు వేద పండితులు స్వాగతం పలికారు. స్వామివారి అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ నంది మండపంలో వేద పండితులు ఆలయ అర్చకులు ఆశీర్వదించగా ఆలయ చైర్మన్ కంటే జగదీష్ మోహన్ వారిని సత్కరించి, తీర్థ ప్రసాదాలు చిత్రపటాన్ని అందజేశారు. తూర్పుగోదావరి జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి సునీత గంధం, కాకినాడ జిల్లా నాల్గవ జూనియర్ జడ్జి నిరూప ఖంజీ, కోర్టు సిబ్బంది సామర్లకోట రెవెన్యూ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కోళ్ల ఫారం దుర్గంధం నుంచి విముక్తి కల్పించండి

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : జనావాసల మధ్య ఏర్పాటు చేసిన కోళ్ళ ఫారం తొలగించి, ఆ ప్రాంత ప్రజలను దుర్గంధం నుండి విముక్తి కలిగించాలని కోరు తూ ప్రజాసమస్యలు పరిష్కార వేదికలో జిల్లా కలెక్టరుకు తూరంగి గోపీనాథ్ నగర వాసులు వినతి పత్రం అందజేశారు. తూరంగి గోపి నగర్ పాత గౌతమ్ కాన్వెంట్ హైస్కూల్ జంక్షన్ దగ్గరలో ఇళ్ళ మధ్య రామిశెట్టి ప్రసాద్ రేకుల షెడ్డు వేసి కోళ్ళు పెంచుతు న్నారని దీంతో దుర్గంధం వెలువడి గృహాలలో నివసిం చలేక పోతున్నామని, ప్రతి రోజు రాత్రులు సుమారు 3గంటల వరకు కొంత మంది చేరి మద్యం సేవించడం జరుగుతుందని, దీంతో చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని వారు తెలిపారు. వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని కోళ్ళ పెంపకాన్ని తొలగించాలని ఆ ప్రాంత వాసులు కాకి నాగేశ్వరావు, రాజేశ్వరి, గంగాధర రావు, వరలక్ష్మి, నరసింహ రావు, అశ్వని సత్యవతి శ్రీలక్ష్మి కుమారి, జానకిరామ్, సుబ్బారావు, రామలక్ష్మి కోరారు.

పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు : షబ్నం

విశాలాంధ్ర - ఏలూరు : కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఏలూరు జిల్లా వ్యాప్తంగా పంచారామ క్షేత్రాలకు వెళ్లే భక్తులకు అనుగుణంగా ప్రత్యేక సర్వీసులను నడపనున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎస్ కే.షబ్నం చెప్పారు. ఈ నెల 26, నవంబరు 2,9,16 తేదీల్లో ఏలూరు-నూజివీడు-జంగారెడ్డిగూడెం డిపోల నుండి ఆదివారం రాత్రి ఎనిమిది గంటలకు ప్రత్యేక బస్సులు బయలుదేరి తిరిగి సోమవారం రాత్రికి గమ్యస్థానాలకి చేరుకుంటాయని వివరించారు. ఈ క్షేత్రాలకు వెళ్లేందుకు జిల్లా వ్యాప్తంగా ఒకే టికెట్టు ధర నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు రూ.900లు, ఆల్ట్రా డీలక్స్ సర్వీసులకు రూ.1100లు, సూపర్ లగ్జరీ రూ.1200లు ధర నిర్ణయించినట్లు చెప్పారు. ఈ క్షేత్రాలకు వెళ్లేందుకు ముందుగానే అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం చేసుకునే వెసులుబాటు కల్పించామన్నారు. ఒకే గ్రామం నుండి 36, 40 మంది ఉంటే వారందరికీ కలిపి ఒక ప్రత్యేక బస్సు సర్వీస్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. సౌకర్యం పొందాలనుకునేవారు తమకు దగ్గరలో ఉన్న డిపో మేనేజర్ ని సంప్రదించాలని కోరారు. అదేవిధంగా ఆహ్లాదకరమైన నవంబరు, డిసెంబరు నెలలలో విహారయాత్రల కోసం ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. అయ్యప్ప స్వాముల కోసం గురుస్వాముల కోరికపై వారికి నచ్చిన విధంగా ఎన్ని రోజులైనా స్పెషల్ ప్యాకేజీపై శబరిమలై ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నేరుగా ఆయా ప్రాంతాల నుండి శబరిమలై వెళ్లి రావడానికి 4 రోజులకి రూ.4500, 6 రోజులకి రూ.5500తో ప్రత్యేక టూర్ ప్యాకేజీలు పెట్టినట్లు చెప్పారు. అంతేకాకుండా ఈ నెలలో ప్రతి శనివారం, ఆదివారం రాత్రి 8 గంటలకు శ్రీశైలం క్షేత్రానికి ప్రత్యేక బస్సు సర్వీసులు అన్ని డిపోల నుండి ఏర్పాటు చేసినట్లు వివరించారు. వివరాలకు ఏలూరు డిపో 63038 59484, జంగారెడ్డిగూడెం డిపో 94929 49350, నూజివీడు డిపో 995922-5461, మార్కెటింగ్ సెల్ 9346767670 నంబర్లకు సంప్రదించాలని డిపిటిఓ షబ్నం స్పష్టం చేశారు.

పసిప్రాణం నిలిపిన.. ఎంపీ పుట్టా

విశాలాంధ్ర ప్రతినిధి -ఏలూరు: మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గత నెల 27న జంగారెడ్డిగూడెం పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా తమ 5 నెలల చిన్నారి శాన్వి రియాన్విక ఆరోగ్య సమస్యను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు పేద దళిత కుటుంబానికి చెందిన గొల్ల ముత్యాలరావు, వినీత దంపతులు. గుండెలో రంధ్రం ఉన్న ఆ చిన్నారికి ఆపరేషన్ చేయాలని, అందుకు దాదాపు 4 లక్షలు ఖర్చు అవుతుందని, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎంపీ ద్వారానే 1.7 లక్షలు మంజూరు అయ్యాయని గుర్తుచేసిన బాలిక తల్లిదం డ్రులు, మిగిలిన డబ్బులు లేక వైద్యం చేయిం చలేకపోతున్నామని కన్నీరు మున్నీరు అయ్యారు. చలించిన ఎంపీ అప్పటికప్పుడు స్థానిక ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడారు. డబ్బుల సమస్య ఉంటే తాను చూసుకుంటానని, ఆ చిన్నారికి వెంటనే వైద్యం చేయాలని కోరటం జరిగింది. కేవలం 5నెలల వయసున్న బాలికకు ఆపరేషన్ విజయవాడలోనే సాధ్యం అవుతుందని స్థానిక ఆసుపత్రిలో చెప్పగా, చిన్నారిని విజయవాడ రమేష్ ఆసుపత్రికి తరలించారు. కొద్ది రోజుల కిందట రమేష్ ఆసుపత్రిలో వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స చేయగా సోమవారం చిన్నారిని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. చిన్నారి శాన్వి ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన విషయం తెలుసుకున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బాలిక తల్లిదండ్రులతో ఫోన్‌లో మాట్లాడారు. చిన్నారి పూర్తిగా కోలుకున్న తర్వాత తాను స్వయంగా పరామర్శిస్తానని చెప్పిన ఎంపీ, మంచి చదువులు చదువుకుని బాలిక భవిష్యత్తులో డాక్టర్ కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఏ సహాయం కావాలన్నా తనను సంప్రదించాలని చెబుతూ,ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బాలిక తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా చిన్నారి శాన్వి తల్లిదండ్రులు మాట్లాడుతూ.. ఎంపీ మేలు ఈ జన్మలో మరిచిపోలేమని,తమ బాధను ఎంపీ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే, ఆసుపత్రి వర్గాలతో మాట్లాడి సకాలంలో ఆపరేషన్ జరిగేట్లు చేసి, తమ బిడ్డ ప్రాణం కాపాడిన దేవుడు ఎంపీ పుట్టా మహేష్ కుమారని జీవితాంతం రుణపడి ఉంటామని, సొంత డబ్బులతో వైద్యం చేయించిన ఇటువంటి ఎంపీని ఎప్పుడూ చూడలేదని, ఇటువంటి ఎంపీ ఇక్కడ ఉండటం తమ అదృష్టం, ఏలూరు ప్రజల అదృష్టం అంటూ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.